

నిష్పాక్షిక వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY



శనివారం 4-04-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 07 రూ॥ 6.00









## జీవో నంబర్ 24 జారీ!

# "పారాక్వాట్" వినియోగం.. రైతు ప్రాణానికే ప్రమాదం

## "పారాక్వాట్" నిషేధం.. రేవంత్ సార్కార్ గొప్ప నిర్ణయం




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


- సీఎం రేవంత్ కు తెలంగాణ సమాజం రుణపడి వుంటుంది.
- ఎక్కడా దొరకకుండా కఠినంగా చూస్తే తెలంగాణ సమాజం మరింత సంతోష పడుతుంది.

- పారాక్వాట్ చేనుకు చేసే మేలుకన్నా రైతుకు చేసే చేటు ఎక్కువ.
- ఏటా పరక్వాట్ కాటుకు వేలాది మంది రైతులు బలి.
- ఒక్క తెలంగాణ లోనే వెయ్యి మందికి పైగా ప్రాణాలు పోయాయి.
- కేంద్ర ప్రభుత్వం ఈ గడ్డి మందును నిషేదించాలని డిమాండ్.
- రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి నిషేధ అధికారం లేదు.
- కేవలం 2 నెలలు మాత్రమే నిషేధం విధించే అధికారం.
- ప్రతి రెండు నెలలకోసారి నిషేధం పొడిగించాల్సి వస్తుంది.
- ఆస్ట్రేలియా, చైనా నుంచి దిగుమతి నిషేధం కేంద్రం విధించాలి.
- రాష్ట్రంలో ఉన్న అన్ని షాపులలో తనిఖీలు చేసి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి.

- పేద రైతులు కలుపు ఖర్చులు తట్టుకోలేక గడ్డి మందు మీద ఆధారపడుతున్నారు.
- అతి తక్కువ ఖర్చుతో వస్తుందని అనుకుంటున్నారు.
- ప్రాణాలు తీసే అత్యంత ప్రమాదకరమని తెలిసినా వినియోగిస్తున్నారు.
- అనేక మంది రైతులు ప్రాణాలు కోల్పోతున్నారు.
- వ్యవసాయం కూడా ప్రమాదకరం చేసుకుంటున్నారు.
- కలుపు కూలీలకు ఆర్థిక స్తోమత సరిపోక గడ్డి మందు వినియోగిస్తున్నారు.
- ప్రాణాలకన్నా ఏది విలువైంది కాదు. •ప్రాణం పోతే తిరిగి వచ్చేది కాదు.
- ఏమర పాటు కూడా గడ్డి మందు వల్ల ప్రాణాలు పోతున్నాయి.
- గడ్డి మందుకు విరుగుడు కూడా లేదు.
- ఆర్థిక, కుటుంబ సమస్యలు ఎదుర్కొనే రైతు ప్రాణం తీసుకోవడానికి తాగుతున్నారు.
- వాసనకే చనిపోతున్న రైతులు ఒక వైపు..
- జీవితం మీద విరక్తితో కొంత మంది గడ్డి మందు సేవించి ప్రాణాలు తీసుకుంటున్నారు.
- తెలంగాణ ప్రభుత్వం నిషేధం తెచ్చి మంచి ప్రయత్నం చేసింది.

హైదరాబాద్, నేటిధాత్రి:

రైతులు ప్రాణాలను బలిగొంటున్న గడ్డి మందును రేవంత్ సర్కార్ నిషేదించింది. ఇకపై రైతులు ఆ గడ్డి మందును వాడకూడదని ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడా డీలర్లు ఈ మందును కొనుగోలు చేయడం గాని, సరఫరా చేయడం గాని, రైతులకు విక్రమించడాలు కాని చేయెద్దని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. అందుకోసం తెలంగాణ ప్రభుత్వం జీవో. నెంబర్.24 జారీ చేసింది. రైతుల ప్రాణాలను కాపాడే ప్రయత్నం చేసింది. దేశంలో కొన్ని సంవత్సరాలుగా ఈ మందును కలుపు నివారణ కోసం రైతుల పొలలకు వినియోగిస్తున్నారు. దేశ వ్యాప్తంగా రైతులు కలుపు నివారణ కోసం వాడుతున్న గడ్డి మందు పరాక్వాట్. కొన్ని సంవత్సరాలుగా ఈ మందును రైతులు కలుపు నివారణ కోసం పిచికారి చేస్తున్నారు. ఈ మందు వల్ల మంచి కన్నా, నష్టమే ఎక్కువ అని రైతులకు తెలుసు. అంతే కాదు ఆ మందు కీడును తలపెడుతుందని తెలుసు. ఆ మందు వాసన చూస్తేనే మనుషులకు అత్యంత ప్రమాదమని తెలుసు. ఆ మందును పిచికారి చేయడానికి రైతులు తమ ముక్కుల్లోకి కనీసం గాలి దూరనంత తువ్వాలు కట్టుకొని మరీ పిచిరారీ చేస్తారు. ఏ మాత్రం ఆ మందు తుంపరలు ముక్కుల్కోకో, కళ్లలోకో వెళ్లినా ఎంతో ప్రమాదం. ప్రాణాలు గాలిలో కలిపోతాయి. అయినా రైతుకు తప్పదు. ఎందుకంటే రైతు కష్టం పగవాడికి కూడా రావొద్దంటారు. ఆ మందును కొంత మంది రైతులు కలుపు నివారణ కోసమే కాకుండా, బాదల నుంచి జీవితాలను విముక్తి చేసుకోవడానికి కూడా వాడుతున్నారంటే ఎంత దయనీయ పరిస్దితో కూడా అర్దం చేసుకోవచ్చు. ఈ మందు మీద దేశ వ్యాప్తంగా అనేక ప్రజాసంఘాలు, రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు బ్యాన్ చేయాలిన నిరసనలు తెలియజేస్తున్నాయి. రైతుల ప్రాణాలను బలిగొంటున్న ఈ గడ్డి మందు మూలంగా లాభం కన్నా, నష్టమే ఎక్కువ జరుగుతోంది. ఆ మందును పిచికారి చేసి, వచ్చిన రైతు బతుకుతాడో లేదో కూడా తెలియనటు వంటి పరిస్థితులున్నాయి. అలాంటి మందును బ్యాన్ చేయాలని డిమాండ్ వుంది. కాని గత ప్రభుత్వం పట్టించుకోలేదు. దానిపై దృష్టి పెట్టలేదు. రైతుల ప్రాణాలు పోతున్నాయని తెలిసినా దాని గురించి ఆలోచించలేదు. ప్రత్యామ్నాయ మందులను గుర్తించలేదు. దేశ వ్యాప్తంగా ఈ మందునే రైతులు పొలలకు వినియోగిస్తున్నారు. అయితే ఈ మందు నిషేదం అనేది పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో లేదు. దానిని పూర్తిగా రద్దు చేయాలంటే కేంద్ర ప్రభుత్వం మాత్రమే చేయగలదు. వ్యవసాయ శాఖ అనేది ఉమ్మడి జాబితాలో వున్నది. అందువల్ల కేంద్రం జోక్యం లేకుండా ఆ గడ్డి మందు మీద చర్చలు తీసుకోవడానికి గత ప్రభుత్వం చొరవ చూపలేదు. అయితే రైతుల ప్రాణాలను దృష్టిలో పెట్టుకొని రేవంత్ సర్కార్ కఠినమైన నిర్ణయం తీసుకున్నది. ఈ మందును రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీకుంటామని రేవంత్ సర్కార్ హెచ్చరిస్తోంది. కాకపోతే ఈ మందు నిషేదం రాష్ట్ర ప్రభుత్వం కేవలం రెండు నెలలు మాత్రమే రద్దు చేయగలదు. అందువల్ల ప్రతి రెండు నెలలకోసారి ఈ మందు రద్దుపై నిర్ణయం తీసుకుంటారు. నిషేదం విదిస్తూ వుంటారు. రెండు నెలలు గడువు తీరిన తర్వాత ప్రభుత్వం మర్చిపోయినా ఇబ్బంది ఎదురౌతుంది. అందువల్ల ప్రభుత్వం, వ్యవసాయ శాఖ ఉన్నతాదికారులు దీనిపై దృష్టిపెట్టాల్సిన అవసరం వుంది. ఈ రెండు నెలలు నిజానికి రైతులకు ఈ గడ్డి మందు ఉపయోగం వుండదు. కాని రెండు నెలల తర్వాత వర్షాలు పడి, సాగు మొదలు పెడితే మళ్లీ రైతులు ఈ మందు కోసం ఆలోచిస్తారు. దానిని కొనుగోలు చేస్తారు. ఆ లోపు ఈ మందు వాడకంపై ప్రజల్లో చైతన్యం కల్గించాలి. ఆ మందును వినియోగించొద్దని సూచనలు చేయాలి. దానిపై పెద్దఎత్తున ప్రచారం చేయాలి. రాష్ట్రంలోనే అందుబాటులో లేకుండా చూసుకోవాలి. పక్క రాష్ట్రాల నుంచి రైతులు తెచ్చుకోకుండా చూసుకోవాలి. అందుకోసం నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలి. లేకుంటే ఈ మందు రాష్ట్రంలో రాకుండా ఆపడం కష్టసాధ్యమౌతుంది. రైతులు వాడకుండా చూసుకునే బాధ్యత నిర్వర్తించినట్లౌవుంది. గడ్డి మందు అనేది కలుపు తీయడం కోసం వినియోగించుకునే అవసరమైంది. దాని ఖరీదు కూడా చాల తక్కువ. ఇతర పురుగు మందులకన్నా చాలా చౌక. కేవలం రూ.200 రూపాయలతో ఈ మందు కొనుగోలు చేసి, ఏకరం పొలానికి పిచికారి చేస్తారు. దాంతో రైతుకు కలుపు నివారణ ఖర్చు చాలా వరకు తగ్గుతుంది. పేద రైతులైనా, పెద్ద రైతులైనా సరే కలుపు నివారణ కోసం గతంలో కూలీలను వినియోగించుకునేవారు. రైతు కూలీలు ఆ గడ్డిని తొలగిస్తూ వుండేవారు. అలా కొన్ని రోజుల పాటు కూలీలను రప్పించుకొని కలుపు తీయించు కునేవారు. అది కొంత ఖర్చుతో కూడుకున్నది. ఆ ఖర్చు తప్పుతుందని రైతులు భావించి, ఈ గడ్డి మందును వాడుతున్నారు. పైగా ఇటీవల రైతు కూలీలు దొకడం కష్టమైపోయంది. ఉపాధి హామీ పనుల మూలంగా రైతులకు కూలీలు దొరకడం కష్టమైపోయంది. ఉపాధి హామీ లేని సమయంలో రైతు కూలీలుగా మహిళలు గ్రామాల్లో పొలం పనులు ఎక్కువగా చేస్తుండేవారు. నాట్లు వేయడం, కలుపు తీయడం, కోత కోయడం, తూర్పార పట్టడం వంటి పనులతో కూలీలు బిజీగానే వుండేవారు. ఎప్పుడైతే ఉపాధి హామీ పథకం అమలు మొదలైందో అప్పటి నుంచి పొలం పనులకు రైతు కూలీలు దొరకడం కష్టమైపోయింది. పేద ప్రజలకు పనులు లేక, పల్లెల్లో పస్తులుంటున్నారని తెలిసి, గతంలో కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకం తెచ్చింది. దాని వల్ల ప్రజలకు ఎక్కువ ప్రయోజనం కలిగింది కూడా వాస్తవమే. కాని కొండ నాలుకు మందేస్తే వున్న నాలుక ఊడిపోయినట్లైంది. ఉపాధి హామీ పనులకు అలవాటు పడిన కూలీలు, పొలం పనులకు వెళ్లడం మానేస్తున్నారు. దాంతో వరి నాట్ల నుంచి మొదలు, కలుపుకు మందు వాడుతూ, కోతలకు కూడా మిషన్లు వచ్చేశాయి. ఇలా రైతులకు మేలు జరుగుతున్నా, కలుపు విషయంలో మాత్రం గడ్డి మందు ప్రాణాల మీదకు తెస్తోంది. అందుకే ఏది ఏమైనా సరే, రైతుల ప్రాణాలే తమకు ముఖ్యమని రేవంత్ సర్కారు గడ్డి మందు మీద నిషేదం విధించింది. గడ్డి మందును రైతుల వాడకుండా చూడాలని చెబుతోంది. ప్రాణం కన్నా ఈ ప్రపచంలో ఏదీ విలువైంది కాదు. బతకడానికి అవసరమైన ఆహారం పండించే క్రమంలో గడ్డి మందును సాగులో వినియోగించి రైతులు ఉత్త పుణ్యానికి ప్రాణాలు పోవడం నిజంగా బాదాకరం. ఒకప్పుడు పంటలు చేతికి రాక రైతులు ఆత్మహత్యలు చేసుకునేవారు. కాని ఇప్పుడు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి వచ్చినా కలుపు మందు మూలంగా రైతుల ప్రాణాలపోవడం అత్యంత విషాదకరం. అందుకే రేవంత్ సర్కార్ మంచి నిర్ణయం తీసుకున్నది. అన్ని వర్గాల నుంచి రేవంత్ సర్కార్‌కు ప్రశంసలు అందుతున్నాయి. రైతులు ప్రాణాల కాపాడే ప్రయత్నం గొప్ప రైతు విజయమని అంటున్నారు. రేవంత్ సర్కారును సమాజంలోని అన్ని వర్గాలు కొనియాడుతున్నాయి. రేవంత్ సర్కారు తీసుకున్న నిర్ణయం అన్ని రాష్ట్రాలే కాదు, కేంద్రం కూడా తీసుకొని, ఆస్ట్రేలియా, చైనాల నుంచి అక్రమంగా రవాణ అవుతున్న గడ్డి మందును నిషేదిస్తే, రైతుల ప్రాణాలు కాపాడిన వాళ్లౌతారు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి



# నేటిధాత్రి
తెలుగు వార్తా పత్రిక

22ND ANNIVERSARY

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయండి

శనివారం 4-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 07 రూ॥ 6.00




చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# నిర్మలా సీతారామన్ నేతృత్వంలో
# దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్టం




## పూర్తిస్థాయి రక్షణ, ఆర్థిక మంత్రిత్వశాఖలు నిర్వహించిన రెండో మహిళ

## నిర్మలమ్మ ఆర్థిక మంత్రిగా ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక వ్యవస్థగా భారత్

- రూ. 12లక్షలకు పన్ను పరిమితిని పెంపుతో మధ్యతరగతికి వూరట
- కార్పొరేట్ పన్ను 30% నుంచి 22%కు తగ్గింపు
- జవహర్‌లాల్ యూనివర్సిటీ నుంచి 2019లో "డిస్టింగ్విష్‌డ్ అలూమినీ అవార్డ్"
- పీఎం స్వనిధి కింద వీధి వ్యా పారులకు రుణాలు
- నగరాల్లో "వీక్లీ హాట్స్" (స్ట్రీట్ ఫుడ్ హబ్స్) ఏర్పాటుకు చర్యలు
- ఏడుసార్లు ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళల జాబితాలో స్థానం
- తమిళనాడు పుట్టినిల్లు, ఆంధ్ర మెట్టినిల్లు





**హైదరాబాద్, నేటిధాత్రి:**
ప్రముఖ ఆర్థికవేత్త, బీజేపీ నాయకురాలు నిర్మలా సీతారామన్ ప్రస్తుతం భారత ఆర్థిక మరియు కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. 2019 నుంచి ఆమె ఈ పదవిలో కొన సాగుతున్నారు. అంతకుముందు ఆమె రక్షణ మంత్రిత్వశాఖను నిర్వహించారు. 2016 నుంచి కర్ణాటక రాష్ట్రం నుంచి ఆమె రాజసభ సభ్యురాలిగా కొనసాగుతున్నారు. 1959 ఆగస్టు 19న మదురై (తమిళనాడు) పట్టణంలో జన్మించారు. సీతాలక్ష్మి కళాశాలలో చదువుకున్న ఆమె 1980లో ఆమె ఆర్థశాస్త్రంలో డిగ్రీ పట్టాను పొందారు. తర్వాత ఆమె ఎకనామిక్స్, ఫిలాసఫీల్లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీని జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీనుంచి పూర్తిచేశారు. నిర్మలా సీతారామన్ 2008లో బీజేపీలో చేరి 2010 నుంచి 14 వరకు పార్టీ ప్రతినిధిగా వ్యవహరించారు. 2014లో నరేంద్రమోదీ తొలి మంత్రివర్గంలో ఆమె వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వశాఖకు సహాయమంత్రిగా ఇండిపెండెంట్ చార్జ్‌తో పనిచేశారు. ఈ పదవిలో 2017 సెప్టెంబర్ వరకు కొనసాగారు. 2014 మే నుంచి నవంబర్ వరకు ఆమె స్వల్పకాలం పాటు ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల సహా యమంత్రిగా విధులు నిర్వర్తించారు. మంత్రిపదవిని చేపట్టిన తర్వాత 2014 జూన్‌లో ఆంధ్ర ప్రదేశ్ నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2017 సెప్టెంబర్‌లో దేశానికి 28వ రక్షణశాఖ మం త్రిగా నియమతులయ్యారు. మోదీ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత 2019 మే 30న ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాలశాఖ మంత్రిగా నియుక్తులయ్యారు. ఐదేళ్లపాటు ఇదే పదవిలో కొనసాగిన ఆమె, 2024లో మూడోసారి మోదీ ప్రభుత్వం కొలువుదీరగా ఇదే పదవిలో ఇప్పటికీ కొనసాగుతున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రక్షణ, ఆర్థిక శాఖలను నిర్వహించిన తొలి మహిళగా ఆమె చరిత్ర సృష్టించారు. దేశంలో మధ్యలో విరామం లేకుండా సుదీర్ఘకాలం ఆర్థిక మంత్రిగా పనిచేసిన సి.డి.దేశ్‌ముఖ్ (1950–56)ను అధిగమించి, ఆ రికార్డును బద్దలు కొట్టారు. అంతేకాదు 2026 ఫిబ్రవరిలో పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌తో, ఆమె వరుసగా 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన తొలి ఆర్థిక మంత్రిగా మరో మైలురాయిని దాటారు.

తమిళ అయ్యంగార్ కుటుంబానికి చెందిన ఆమె తల్లిదండ్రులు, సావిత్రి, నారాయణన్ సీతారామన్. ఆమె తండ్రి ఇండియన్ రైల్వేస్‌లో పనిచేశారు. విల్లూపురంలోని సేక్రెడ్ హార్ట్ కాన్వెంట్ ఆం గ్లో–ఇండియన్ స్కూల్, చెన్నైలోని విద్యోదయా పాఠశాలలో తన పాఠశాల విద్యను పూర్తిచేశారు. ఆమె సెంట్. ఫిలోమినా స్కూల్ నుంచి ఎస్ఎస్ఎల్‌సీ ఉత్తీర్ణత సాధించగా, తిరుచురాపల్లిలోని హోలీ క్రాస్ స్కూల్‌లో తన హయ్యర్ సెకండరీ విద్యను పూర్తిచేశారు. తిరుచిరాపల్లిలోని సీతాలక్ష్మీ రామస్వామి కాలేజీలో చదివి ఎకనామిక్స్‌లో డిగ్రీ (1980) సాధించారు. తర్వాత ఢిల్లీలోని జవహర్‌లాల్ యూనివర్సిటీ నుంచి 1984లో ఎకనామిక్స్, ఫిలాసఫీల్లో మాస్టర్స్ డిగ్రీ పొందారు. తర్వాత ఆమె ఎకనామిక్స్‌లో పీహెచ్‌డీ కోసం తన పేరు నమోదు చేసుకున్నప్పటికీ, మధ్యలోనే దాన్ని నిలిపేసి, లండన్ వెళ్లిపోయారు. ఆమె భర్త పరకాల ప్రభాకర్‌కు లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో స్కాలర్‌షిప్ రావడం ఇందుకు కారణం. లండన్ వెళ్లిన తర్వాత రీజెంట్ స్ట్రీట్ (లండన్)లోని హోమ్ డెకాన్ స్టోర్‌లో ఆమె సేల్స్‌పర్సన్‌గా పనిచేశారు. తర్వాత అగ్రికల్చరల్ ఇంజినీర్స్ అసోసియేషన్‌లో ఒక ఆర్థికవేత్త వద్ద అసిస్టెంట్‌గాకొంతకాలం, ప్రిన్స్ వాటర్‌హౌజ్ కూపర్స్‌లో ఆర్&డి సీనియర్ మేనేజర్‌గా మరికొంతకాలం, బీబీసీ వరల్డ్ సర్వీస్‌లో స్వల్పకాలం పనిచేశారు. 1991లో ఇండియాకు తిరిగివచ్చిన తర్వాత సెంటర్ ఫర్ పబ్లిక్ పాలసీ సర్వీసెస్ (హైదరాబాద్)లో డిప్యూటీ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2004లో ఆమె ప్రణవ పేరుగల ప్రైవేటు కో–ఎడ్యుకేషన్ స్కూల్‌కు సహవ్యవస్థాపకులుగా వున్నారు. 2003లో నేషనల్ కమిషన్ ఫర్ వుమెన్‌లో సభ్యురాలిగా నియమితులై 2005 వరకు ఇదే పదవిలో కొనసాగారు.

2006లో ఆమె బీజేపీ సభ్యత్వం తీసుకోగా 2008లో నేషనల్ ఎగ్జిక్యూటివ్ కమిటీలో సభ్యురా లిగా నియమితులయ్యారు. 2010లో పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులై 2014 వరకు ఆ పదవిలో కొనసాగారు. తర్వాత మోదీ ప్రభుత్వంలో రక్షణ మంత్రిత్వశాఖను నిర్వహించిన ఆమె, ఇందిరాగాంధీ తర్వాత ఈ పోర్ట్‌పోలియోను నిర్వహించిన రెండో మహిళగా రికార్డు సృష్టించారు. ఈమె రక్షణమంత్రిగా వున్న కాలంలోనే 2019 ఫిబ్రవరి 26న భారత వాయుసేన, బాలాకోట్ దాడులు నిర్వహించింది. అదే ఏడాది జరిగిన సాధారణ ఎన్నికల్లో మోదీ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడంతో, నిర్మలాసీతారామన్‌కు ఈసారి ఆర్థిక మంత్రిత్వ బాధ్యతలు అప్పగించారు. 2019, మే 30న ఆమె ఈ బాధ్యతలను స్వీకరించారు. ఇందిరాగాంధీ తర్వాత పూర్తిస్థాయి రెండో మహిళా ఆర్థిక మంత్రిగా మరో చరిత్ర సృష్టించారు. కోవిడ్–19 మహమ్మారి సమయంలో "కోవిడ్–19 ఎకనామిక్ రెస్పాన్స్ టాస్క్‌ఫోర్స్"కు ఇన్–చార్జ్‌గా వ్యవహరించారు. ఈమె హయాంలోనే 2022లో మనదేశం ప్రపచంలో ఐదో బలమైన ఆర్థిక వ్యవస్థగా, 2025లో నాలుగో పెద్ద ఆర్థిక వ్యవస్థగా రూపొందడం విశేషం. ఆర్థికమంత్రిగా ఆమె బాధ్యతలు స్వీకరించక ముందు మనదేశం ప్రపంచంలో పదో ఆర్థిక వ్యవస్థగా వుండేది. ఆర్థికమంత్రిగా ఆమె కార్పొరేట్ పన్నును 30% నుంచి 22%కు తగ్గించారు. అదే కొత్త కంపెనీలకు ఇది 15% మాత్రమే. పది జాతీయ బ్యాంకులను విలీనం చేసి నాలుగు పటిష్టమైన ప్రభుత్వ రంగ బ్యాంకులుగా తీర్చిదిద్దా రు. కోవిడ్ సమయంలో రూ. 20లక్షల కోట్ల ఆత్మనిర్భర్ భారత్ ప్యాకేజీని ప్రకటించి దేశ ఆర్థిక వ్యవస్థను ఆదుకున్నారు. యూపీఐ చెల్లింపులు, డిజిటల్ ఆర్థిక లావాదేవీలను ప్రోత్సహించడం లో కీలకపాత్ర పోషించారు. మేకిన్ ఇండియా కింద దేశీయంగా రక్షణ ఆయుధాల తయారీని ప్రోత్సహించారు. సుఖోయ్–30ఎంకేఐ యుద్ధ విమానంలో ప్రయాణించిన తొలి మహిళా రక్షణ మంత్రిగా గుర్తింపు పొందారు. దేశాన్ని గ్లోబల్ ఫార్మారంగంలో తయారీ కేంద్రంగా మార్చేందుకు రూ. 10వేల కోట్లతో కొత్త పథకాన్ని ప్రారంభించారు. చిన్న మధ్యతరహా కంపెనీలను ప్రోత్స హించేందుకు రూ. 10వేల కోట్లతో ప్రత్యేక నిధిని ఏర్పాటు చేశారు. రైతులకు వ్యవసాయ సమాచారాన్ని అందించేందుకు బహుభాషా "ఏఐ"ని ప్రవేశపెట్టారు. పర్యావరణ పరిరక్షణ కోసం కా ర్బన్ క్యాప్చర్ సాంకేతికతపై రూ. 20వేల కోట్ల పెట్టుబడి పెట్టాలని నిర్ణయించారు. మధ్యతరగతి ప్రజలకు పన్ను ఉపశమనాన్ని కల్గిస్తూ రూ. 12లక్షల వరకు ఆదాయం వున్నవారికి పన్ను మినహాయింపు లభించేలా ఆదాయపు పన్ను శ్లాబులను సవరించారు. పీఎం స్వనిధి కింద వీధి వ్యా పారులకు రుణాలు అందించి ఆర్థికంగా ఆదుకునే కార్యక్రమం చేపట్టారు. వీటిని మరింత విస్త రిస్తూ నగరాల్లో "వీక్లీ హాట్స్" (స్ట్రీట్ ఫుడ్ హబ్స్) ఏర్పాటుకు చర్యలు తీసుకున్నారు. జవహర్‌లాల్ యూనివర్సిటీ ఆమెకు 2019లో "డిస్టింగ్విష్‌డ్ అలూమినీ అవార్డ్"ను ప్రదానం చేసింది. 2024లో ప్రముఖ ఫోర్బ్స్ మ్యాగజైన్ ఆమెను ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన మహిళల్లో 24వ వారుగా పేర్కొంది. ఈవిధంగా ఫోర్బ్స్ శక్తివంతమైన మహిళల జాబితాల్లో చోటు సంపాదించడం వరుసగా ఏడవసారి! 2019(34), 2020(41), 2021(37), 2022(36), 2023(32), 2024(28)వ ర్యాంకులను పొందడం విశేషం. ఎకనామిక్ టైమ్స్ అవార్డ్స్–2021లో ఆమె "బిజినెస్ రిఫార్మర్ అవార్డు"ను స్వీకరించారు. ఆమె జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిలటీలో చదువుతున్న కాలంలో, ఆంధ్రప్రదేశ్‌లోని నర్సా పురానికి చెందిన పరకాల ప్రభాకర్‌తో పరిచయం 1986లో వివాహంగా మారింది. ఈ దంప తులకు ఒక కుమార్తె పేరు వాఙ్మయి. ఆమె జర్నలిస్టుగా వున్నారు. 2014–18 మధ్యకాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి పరకాల ప్రభాకర్ సమాచారశాఖ సలహాదారుగా పనిచేశారు. ట్రెక్కింగ్, ప్రయాణాలు,వంట చేయడం నిర్మల సీతారామన్‌కు ఇష్టమైన వ్యాపకాలు.






# నేటిధాత్రి

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



శనివారం 04-04-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 07 రూ॥ 6.00





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘువేందర్ రావ్
9063524136, 9908658888



# Strengthening the National Economy under the Leadership of Nirmala Sitharaman



## The Second woman to hold full-time charge of both the defence and finance ministries



- The second woman to hold full-time charge of both the Defence and Finance Ministries.
- Under Nirmala Sitharaman's tenure as Finance Minister, India has emerged as the world's fourth-largest economy.
- Relief for the middle class through the enhancement of the income tax exemption limit to ¹ 12 lakhs.
- Reduction of corporate tax rates from 30% to 22%.
- Recipient of the "Distinguished Alumni Award" from Jawaharlal Nehru University in 2019.
- Provision of loans to street vendors under the PM SVANidhi scheme.
- Initiatives undertaken to establish "Weekly Huts" (Street Food Hubs) in urban areas.
- Featured seven times in Forbes' list of the world's most powerful women.
- Tamil Nadu is her birthplace; Andhra Pradesh is her marital home.





HYDERABAD, NETIDHATHRI : Renowned economist and BJP leader Nirmala Sitharaman currently serves as India's Minister of Finance and Corporate Affairs. She has held this portfolio since 2019. Prior to this, she served as the Minister of Defense. Since 2016, she has been serving as a Member of Parliament in the Rajya Sabha, representing the state of Karnataka. She was born on August 19, 1959, in the city of Madurai, Tamil Nadu. After completing her studies at Seethalakshmi College, she earned a bachelor's degree in Economics in 1980. Subsequently, she completed her postgraduate studies in Economics and Philosophy at Jawaharlal Nehru University (JNU). Nirmala Sitharaman joined the BJP in 2008 and served as the party's spokesperson from 2010 to 2014. In 2014, as part of Narendra Modi's first cabinet, she served as the Minister of State (Independent Charge) for the Ministry of Commerce and Industry. She continued in this position until September 2017. For a brief period between May and November 2014, she also discharged duties as the Minister of State for Finance and Corporate Affairs. After assuming ministerial office, she was elected to the Rajya Sabha from Andhra Pradesh in June 2014. In September 2017, she was appointed as the country's 28th Defence Minister. Following the Modi government's return to power for a second term, she was appointed as the Minister of Finance and Corporate Affairs on May 30, 2019. Having served in this capacity for five years, she continues to hold the same portfolio following the formation of the third Modi government in 2024. She made history by becoming the first woman since independence to head both the Defence and Finance ministries. She broke the record previously held by C.D. Deshmukh (1950–56) by becoming the longest-serving Finance Minister in the country to hold the office continuously without any breaks. Furthermore, with the budget presented in Parliament in February 2026, she achieved another milestone by becoming the first Finance Minister to present the budget nine consecutive times. Hailing from a Tamil Iyengar family, her parents were Savitri and Narayanan Sitharaman. Her father worked for the Indian Railways. She completed her schooling at Sacred Heart Convent Anglo-Indian School in Villupuram and at Vidyodaya School in Chennai. She passed her SSLC examinations from St. Philomena School and completed her Higher Secondary education at Holy Cross School in Tiruchirappalli. She pursued her studies at Seethalakshmi Ramaswami College in Tiruchirappalli, earning a degree in Economics in 1980. Subsequently, in 1984, she obtained a Master's degree in Economics and Philosophy from Jawaharlal Nehru University in Delhi. Although she later registered for a Ph.D. in Economics, she discontinued her studies midway and moved to London. This move was prompted by her husband, Parakala Prabhakar, receiving a scholarship to attend the London School of Economics.

After moving to London, she worked as a salesperson at the Regent Street Decan Store on Regent Street. Subsequently, she worked for a period as an assistant to an economist at the Agricultural Engineers Association, served as a Senior Manager in R&D at Pricewater houseCoopers for another period, and worked briefly at the BBC World Service. Upon returning to India in 1991, she was appointed as the Deputy Director of the Centre for Public Policy Services in Hyderabad. In 2004, she co-founded a private co-educational school named Pranava. In 2003, she was appointed as a member of the National Commission for Women, a position she held until 2005.

She joined the BJP in 2006 and was appointed as a member of the National Executive Committee in 2008. In 2010, she was appointed as the party's official spokesperson, a role she continued to fulfil until 2014. Subsequently, having served as the Minister of Defence in the Modi government, she set a record as the second woman—after Indira Gandhi—to hold this portfolio. It was during her tenure as Defence Minister that the Indian Air Force carried out the Balakot airstrikes on February 26, 2019. Following the Modi government's return to power in the general elections held that same year, the responsibilities of the Ministry of Finance were entrusted to Nirmala Sitharaman. She assumed these duties on May 30, 2019. She created history once again by becoming the second full-time female Finance Minister, following Indira Gandhi. During the COVID-19 pandemic, she served as the in-charge of the "COVID-19 Economic Response Task Force." Notably, it was during her tenure that India emerged as the world's fifth-largest economy in 2022, and is projected to become the fourth-largest by 2025. Prior to her assuming the role of Finance Minister, India ranked as the tenth-largest economy globally. As Finance Minister, she reduced the corporate tax rate from 30% to 22%. In contrast, for new companies, this rate is just 15%. Ten nationalized banks were merged and restructured into four robust public sector banks. During the COVID-19 pandemic, she bolstered the nation's economy by announcing the ¹ 20 lakh crore Atmanirbhar Bharat (Self-Reliant India) package. She played a pivotal role in promoting UPI payments and digital financial transactions. Under the "Make in India" initiative, she encouraged the domestic manufacturing of defence equipment. She earned the distinction of being the first female Defence Minister to fly in a Sukhoi-30MKI fighter jet. She launched a new scheme worth ¹ 10,000 crore to transform the country into a global manufacturing hub for the pharmaceutical sector. To encourage Small and Medium Enterprises (SMEs), she established a special fund with an allocation of ¹ 10,000 crore. She introduced a multilingual AI-based system to provide agricultural informant.


Scan QR to hear and read this news in our Netidhatri

నిష్పక్షపాత నిర్భయ నిరంతర పయనం


22ND ANNIVERSARY

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

శనివారం 04-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 07 రూ॥ 6.00









# టెక్స్‌టైల్ రంగంలో తెలంగాణ అగ్రగామి

- ఇక్కడ పెట్టుబడులు పెట్టేవారికి ప్రోత్సహిస్తాం
- చేనేత, ముత్యాలకు పెట్టింది పేరు తెలంగాణ
- ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో సీఎం రేవంత్



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ రైజింగ్‌లో పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు. హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిర్వహించిన ఆసియా టెక్స్‌టైల్స్ కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. ఉత్తమ వస్త్రాల రూపకల్పనలో భారత్‌కు గొప్ప చరిత్ర ఉంది. అనేక రంగాల్లో తెలంగాణ అగ్రగామిగా కొనసాగుతోంది. 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడమే మా లక్ష్యం. పెట్టుబడిదారులకు కావాల్సిన అన్ని సౌకర్యాలూ కల్పిస్తాం. టెక్స్‌టైల్స్ కేవలం పరిశ్రమే కాదు.. చేనేతలకు జీవితం. దక్షిణాసియా టెక్స్‌టైల్స్ క్యాపిటల్‌గా తెలంగాణను తీర్చిదిద్దుతాం. ప్రపంచంలోనే ఫిల్మ్ ప్రొడక్షన్ డెస్టినేషన్‌గా హైదరాబాద్ మారింది. చిత్ర పరిశ్రమను ప్రోత్సహిస్తాం. పర్యావరణ పరిరక్షణెళి మా తొలి ప్రాధాన్యం అని రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన టెక్స్‌టైల్ రంగ ప్రముఖులకు స్వాగతం పలుకుతూ, తెలంగాణను ప్రపంచ వస్త్ర రంగ పటంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ప్రభుత్వ దార్శనికతను పంచుకున్నారు.తెలంగాణకు వస్త్ర రంగంతో ఉన్న చారిత్రక అనుబంధాన్ని గుర్తుచేశారు. భారతదేశానికి అత్యుత్తమ వస్త్రాలను తయారు చేసిన గొప్ప చరిత్ర ఉంది. తెలంగాణ గర్వంగా చెబుతోంది.. టెక్స్‌టైల్ మన డీఎన్ఏలోనే ఉంది. నిజాం కాలంలోనే ప్రపంచ నలుమూలల నుండి వ్యాపారులు హైదరాబాద్ కు వచ్చి వస్త్రాలు, ముత్యాలు కొనుగోలు చేసేవారు అని ఆయన పేర్కొన్నారు. కేవలం పరిశ్రమగానే కాకుండా, ఇది లక్షలాది మందికి జీవనాధారమని.. పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, వరంగల్ దుర్రీస్ వంటివి మన సంస్కృతికి ప్రతీకలని తెలిపారు. తెలంగాణ రైజింగ్ 2047' గురించి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిపై స్పష్టమైన రోడ్ మ్యాప్‌ను వివరిస్తూ, 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను సీఎం ప్రకటించారు. ఇందులో భాగంగా 2034 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యం అని పేర్కొన్నారు. ఇంకా 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాలోనే టెక్స్‌టైల్ రాజధానిగా మార్చడమే మా సంకల్పం అని అన్నారు. అలాగే వరంగల్‌లో ఏర్పాటు చేసిన కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం పత్తి నాణ్యతకు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, పత్తి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రగామిగా ఉందని సీఎం అన్నారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారులకు ఆయన పిలుపునిస్తూ.. 'మీకు విజన్ ఉంటే, మేము మీకు సరైన భాగస్వాములం. మౌలిక సదుపాయాలు, భూమి, విద్యుత్, నీరు, వేగవంతమైన అనుమతులతో పాటు ప్రపంచ స్థాయి విధానాలను మా ప్రభుత్వం అందిస్తుంని అంటూ హామీ ఇచ్చారు. డీప్ టెక్, ఫార్మా, ఏరోస్పేస్ వంటి రంగాల్లో ఇప్పటికే ముందంజలో ఉన్న తెలంగాణ, ఇప్పుడు టెక్స్‌టైల్ ఎకోసిస్టమ్ ను మరింత బలోపేతం చేస్తుందని అన్నారు. మరోవైపు హైదరాబాద్ ఇప్పుడు ప్రపంచ సినిమా నిర్మాణ కేంద్రంగా ఎదుగుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలను ప్రారంభించడాన్ని ఆయన ప్రస్తావించారు. టాలీవుడ్, బాలీవుడ్ మాత్రమే కాక హాలీవుడ్ కూడా హైదరాబాద్ ను కేంద్రంగా చేసుకుంటున్న తరుణంలో సినిమా రంగానికి అవసరమైన ఫ్యాషన్ ను కూడా తెలంగాణ నుంచే అందించేలా ప్రోత్సహిస్తామని చెప్పారు. అదే సమయంలో పర్యావరణ పరిరక్షణకు పెద్దపీట వేస్తూ 'గ్రీన్ టెక్స్‌టైల్ హబ్' లను అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.

## గ్రూప్-1 నియామకాలపై సుప్రీం తీర్పు

ఎక్స్ వేదికగా స్వాగతించిన సీఎం రేవంత్





హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ గ్రూప్-1 నియామకాలపై దాఖలైన పిటిషన్లను సుప్రీంకోర్టు కొట్టివేసిన విషయం తెలిసిందే. ఈ తీర్పుపై సోషల్ మీడియా ఎక్స్ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ గ్రూప్ -1 ఉద్యోగ నియామకాల విషయంలో భారత అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పును స్వాగతిస్తున్నట్లు తెలిపారు. ఇది ఉద్యోగ నియామకాల పట్ల తమ ప్రభుత్వ పారదర్శకతకు, చిత్తశుద్ధికి గుర్తింపుగా భావిస్తున్నామన్నారు. కొలువుల కోసం సంవత్సరాల తరబడి కళ్లు కాయలు కాచేలా ఎదురు చూసి, కన్నవారి కష్టంపై ఆధారపడలేక, కొలువు వస్తుందో రాదో అన్న దిగులుతో పదేళ్లు కాలం

వెళ్లదీసిన గ్రూప్ -1 ఆశావహులకు ఇది పెద్ద ఊరటగా చెప్పుకొచ్చారు. ప్రజా ప్రభుత్వం వచ్చీ రావడంతోనే నోటిఫికేషన్ ఇచ్చిందన్నారు. పరీక్షలు నిర్వహించి నెలల వ్యవధిలో నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. ఈ నియామకాలను అడ్డుకోవాలనుకున్న దుష్ట శక్తుల కుట్రలను కుతంత్రాలను ఛేదించి, రాష్ట్ర పునర్ నిర్మాణంలో తొలి గ్రూప్ -1 అధికారులుగా యువతను భాగస్వాములను చేశామని వెల్లడించారు. వారికి మరోసారి సీఎం అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆలోచనలు, సంకల్పానికి అనుగుణంగా టీజీపీఎస్సీ వ్యవస్థను ప్రక్షాళన చేసి, నిరుద్యోగ యువతకు వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పునరుద్ధరించి, అత్యంత పారదర్శకంగా ఈ నియామకాలను పూర్తి చేసిన టీజీపీఎస్సీ ఛైర్మన్, ఉద్యోగులు, సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ట్వీట్ చేశారు.

## రాఘవచద్దాను తొలగిస్తూ ఆప్ నిర్ణయం



- సభలో మాట్లాడే అవకాశం ఇవ్వరాదని లేఖ
- ఆప్ తీరుపై మండిపడ్డ రాఘవ్ చద్దా
- ప్రజా సమస్యలపై గొంతెత్తితే తట్టుకోలేరా?
- వీడియో విడుదల చేసిన రాఘవ్ చద్దా

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

రాజ్యసభలో ఆమ్ ఆద్మీ పార్టీ ఉ పనేత పదవి నుంచి రాఘవ్



## మరో మూడు రోజులు పార్లమెంట్ సమావేశాలు?

- 16 నుంచి తిరిగి ప్రారంభం అయ్యే సూచనలు
- మహిళా రిజర్వేషన్, ఎఫ్‌సిఆర్ఏ సవరణ బిల్లులపై ఫోకస్

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ముగిసినట్లే భావిస్తున్న సమయంలో,

## దొడ్డి కొమురయ్యకు కేసీఆర్ నివాళి

తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడికి ఘన స్మరణ



హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా బీఆరఎస్ అధినేత



- ఈ రెండు పార్టీలకు తెలంగాణలో కాలం చెల్లింది
- ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే వందసీట్లు సాధిస్తాం
- టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కమార్ గౌడ్

## బీఆర్ఎస్‌లో ఇంటి గొడవలు బీజేపీలో రాముడి రాజకీయం

మంచిర్యాల, నేటిధాత్రి:

తెలంగాణలో బీఆర్ఎస్ ఉనికి కోల్పోయిందని, బీజేపీకి రాష్ట్రంలో స్థానం లేదని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రిలో కాంగ్రెస్ నేతలతో సమావేశమైన ఆయన ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

ప్రతిపక్షాలు ఎన్ని కుట్రలు పన్నినా కాంగ్రెస్‌పై ప్రజలకు విశ్వాసం ఉందని, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలే ఇందుకు నిదర్శనమని అన్నారు. బీఆర్ఎస్‌లో అంతర్గత కలహాలు తారాస్థాయికి చేరుకున్నాయని, కేసీఆర్ కుటుంబంలో విభేదాలు బయటపడుతున్నాయని వ్యాఖ్యానించారు. కవిత వేరు కుంపటి పెట్టుకోవడం, కేటీఆర్-హరీశ్‌రావు మధ్య ఆధిపత్య పోరు, కేసీఆర్ ఫామ్‌హౌస్‌కే పరిమితం కావడం వంటి పరిణామాలతో ఆ పార్టీ రోజురోజుకూ దిగజారుతోందని ఆరోపించారు.

బీజేపీ ఎన్నికలు వచ్చినప్పుడల్లా దేవుళ్ల పేరుతో ఓట్లు అడుగుతోందని, తెలంగాణ ప్రజలు ఆ రాజకీయాన్ని అర్థం చేసుకున్నారని అన్నారు. "రాముడేమైనా బీజేపీ జాగీరా? ఆయనకు ఆ పార్టీ సభ్యత్వమేమైనా ఉందా?" అని ప్రశ్నించారు. కులం, మతం పేరుతో రాజకీయాలు చేసే బీజేపీకి తెలంగాణలో భవిష్యత్ లేదని మండిపడ్డారు.

ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసి 100 సీట్లు గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ పథకాలను కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, పార్టీ కోసం కష్టపడిన వారికి తగిన గుర్తింపు ఉంటుందని చెప్పారు.

### సన్నబియ్యం, ఫ్రీ బస్సు, ఇందిరమ్మ ఇండ్లపై ఫోకస్

దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఆయన అన్నారు. సన్నబియ్యం పథకం చారిత్రాత్మకమని, మహిళల ఫ్రీ బస్సు పథకం విజయవంతంగా నడుస్తోందని, ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో అప్పులు పెరిగాయని, ఆ డబ్బులు ప్రజలకు కాకుండా నేతల జేబుల్లోకే వెళ్లాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ అప్పుల

భారాన్ని మోయాల్సి వస్తోందన్నారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా రూ.5 లక్షల కోట్ల ఒప్పందాలు జరిగాయని పేర్కొన్నారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజల కోసం 12 ఏళ్లలో ఏం చేసిందో చెప్పాలని ప్రశ్నించిన ఆయన, లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను కేంద్రం అమ్మేస్తోందని విమర్శించారు. ఇందిరాగాంధీ నుంచి రాహుల్ గాంధీ వరకు కాంగ్రెస్ నాయకత్వం పేదల కోసం పనిచేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వివేక్తో పాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గిరిజనుల రిజర్వేషన్లు పెంచాం

తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చాం



- ఫీజు రియంబర్స్‌మెంట్ కూడా ఇవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శలు

నారాయణపేట, నేటిధాత్రి:

గిరిజనులకు 6 శాతం రిజర్వేషన్‌ను 10 శాతానికి పెంచిన ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కుతుందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు అన్నారు. గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కూడా ఆయనదేనని పేర్కొన్నారు.

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం బావోజీ జాతరకు మాజీ మంత్రులు హరీశ్‌రావు, శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ, గిరిజనుల అభివృద్ధికి కేసీఆర్ పాలనలో ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని చెప్పారు.

### గిరిజనులకు కాంగ్రెస్ చేసింది 'గుండు సున్నా'

ఎస్సీ, ఎస్టీలకు డిక్లరేషన్ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో ఏమీ చేయలేదని హరీశ్‌రావు విమర్శించారు. రూ.2,730 కోట్లు ఎస్టీల కోసం బడ్జెట్‌లో పెట్టి కేవలం రూ.50 కోట్లే ఖర్చు చేశారని ఆరోపించారు.

గిరిజన విద్యార్థులకు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పి ఒక్కరికీ ఇవ్వలేదని, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయక విద్యకు దూరం చేస్తున్నారని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఎస్టీ కార్పొరేషన్ ద్వారా వేల కోట్ల రూపాయలు అందించిందని, కానీ ప్రస్తుత ప్రభుత్వం సంత్ సేవాలాల్ కార్పొరేషన్‌కు ప్రకటించిన రూ.100 కోట్లలో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు.

"ఎస్టీల ఓట్లు కావాలి గానీ, వారి సంక్షేమం మాత్రం పట్టదా?" అని ఆయన ప్రశ్నించారు.

### రేవంత్‌పై హరీశ్ ఫైర్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి తెలంగాణలో ఆరు గ్యారంటీలు అమలు చేశామని గొప్పలు చెప్పడం సరికాదని హరీశ్‌రావు విమర్శించారు. "ఇంట్లో ఈగల మోత ఉంటే.. కేరళకు వెళ్లి పల్లకీల మోత అన్నట్లు ఉంది'' అంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

లంబాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని, లగచర్లలో లంబాడీల భూములు గుంజుకుని వారిని జైలుకు పంపించారని ఆరోపించారు. సీఎం, ఆయన కుటుంబం ఇతర కార్యక్రమాలకు డబ్బులు వెచ్చిస్తుంటే, ఎస్టీల సంక్షేమానికి మాత్రం నిధులు లేవా అని ప్రశ్నించారు.

### పాలమూరు ఎత్తిపోతలపై నిర్లక్ష్యం

పాలమూరు ఎత్తిపోతల పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్యాకేజ్-3లో కొంత పనిమాత్రమే మిగిలి ఉన్నప్పటికీ, అది పూర్తి చేస్తే కేసీఆర్‌కు పేరు వస్తుందని ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తున్నారని అన్నారు.

పాలమూరు ప్రజలకు అన్యాయం జరగకుండా ఎత్తిపోతల పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ప్రైవేట్ స్కూల్స్ ఫీజుల దోపిడీ నుంచి విద్యార్థుల తల్లిదండ్రులను రక్షించాలి

- ఒకేసారి 30 నుంచి 40 శాతం ఫీజులు పెంచి తల్లితండ్రులను ఆగం చేస్తున్నారు
- ఫీజు నియంత్రణ చట్టం వెంటనే తేవాలి.. ఇందు కోసం అసెంబ్లీ స్పెషల్ సెషన్ నిర్వహించాలి
- ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ లో తెలంగాణ వారికి ఉద్యోగాలు ఇవ్వాలి
- ప్రభుత్వం ఫీజుల నియంత్రణ చట్టం తేకపోతే జాగృతి ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తాం
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, నేటిధాత్రి:

ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఒకేసారి 30 శాతం నుంచి 40 శాతం ఫీజులు పెంచి విద్యార్థుల తల్లిదండ్రులను దోపిడీ చేస్తున్నాయని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని ఇందుకోసం అసెంబ్లీ ప్రత్యేక సెషన్ నిర్వహించి బిల్లు పాస్ చేయాలని డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ జాగృతి కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని 12 వేల ప్రైవేట్ స్కూల్స్ లో 38 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని చెప్పారు. ఆయా విద్యార్థుల తల్లితండ్రులపై ప్రైవేట్ స్కూల్స్ అడ్డగోలుగా ఫీజుల భారం మోపుతున్నాయని మండిపడ్డారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫీజుల



నియంత్రణ చట్టం తేవటంలో విఫలమైందంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి ఆరోపణలు చేశారని గుర్తు చేశారు.

## కల్తీ మామిడి పండ్లతో జాగ్రత్త



- కార్బైడ్‌తో పండించిన పళ్లపై హెచ్చరిక
- అనుమానం వస్తే వెంటనే ఫిర్యాదు చేయండి: సజ్జన్నార్

హైదరాబాద్, నేటిధాత్రి:

మామిడి సీజన్ ప్రారంభమైన నేపథ్యంలో కాల్షియం కార్బైడ్‌తో కృత్రిమంగా పండించిన కల్తీ మామిడి పండ్లపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జన్నార్ ప్రజలకు హెచ్చరిక జారీ చేశారు. వేసవి కాలంలో మార్కెట్లలో మామిడిపండ్ల అమ్మకాలు పెరుగుతుండటంతో కొందరు వ్యాపారులు రసాయనాలతో పండించి విక్రయించే ప్రమాదం ఉందన్నారు. ఇలాంటి పండ్లు ఆరోగ్యానికి హానికరమని, దీర్ఘకాలంలో క్యాన్సర్ ముప్పు కూడా




ఉండొచ్చని నిపుణులు చెబుతున్నారని పేర్కొన్నారు. ఎక్కడైనా కల్తీ మామిడి విక్రయాలు గమనించినా, సమాచారం తెలిసినా వెంటనే డయల్ 100 లేదా హెచ్-ఫాస్ట్ హెల్ప్‌లైన్ 8712661212 కు సమాచారం ఇవ్వాలని సజ్జన్నార్ సూచించారు.





# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక



శనివారం 04-04-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 07 రూ॥ 6.00


22th ANNIVERSARY 2004-2025 వసంతాల అక్షరోద్యమం

నేటిధాత్రి

22ND ANNIVERSARY

# 22వ వసంతపు తోరణం

**చరిత్రను చెప్పాలన్నా , ఆ చరిత్రను నిక్షిప్తం చేయాలన్నా కావాల్సింది "అక్షరం"**

"నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో "21 మైలు రాళ్లు " దాటుకొని ముందుకు సాగుతూ , తెలుగు రాష్ట్రాల గుండెను నింపుకొని , తడి ఆరని అక్షరాలు మోసుకుంటూ పత్రికా ప్రయాణం సాగిస్తూ **"22 వ వసంతం"** లోకి దిగ్విజయంగా అడుగిడుతుందని సగర్వంగా చెబుతున్నాము.

## "నేటిధాత్రి" అక్షర ప్రయాణంలో

**మీరు ఇప్పటివరకు అందించిన , అందిస్తున్న సహాయ , సహకారాలు మునుముందు కూడా ఇలాగే కొనసాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ....**



మీ
**కట్టా శివ సుబ్రహ్మణ్యం**
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444

22ND ANNIVERSARY
వసంతాల అక్షరోద్యమం




మీ
**కట్టా రాఘవేందర్ రావ్**
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
9908658888, 8297779999

**Corporate Office Address :**

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# కార్మికులు ఆరోగ్యంగా ఉంటేనే సంస్థ సరళంగా నడుస్తుంది

- ఎండల తీవ్రత దృష్ట్యా కాంట్రాక్టు కార్మికుల పని వేళలు మార్చాలి.
- కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, తాగేందుకు చల్లటి మంచినీళ్లు అందించాలి.
- సివిల్ అధికారులకు సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో వినతి పత్రం.



మందమర్రి నేటి ధాత్రి

దూలం శ్రీనివాస్ సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మందమర్రి డివిజన్ పరిధిలో పనిచేస్తున్న సివిక్ కాంట్రాక్ట్ కార్మికులకు ఎండల తీవ్రత దృష్ట్యా పని వేళలు మార్చి, కార్మికులు డీహైడ్రేషన్ బారిన పడకుండా ఓ ఆర్ ఎస్, మజ్జిగ ప్యాకెట్లు అలాగే పని ప్రదేశంలో త్రాగడానికి చల్లటి మంచినీళ్లు ఏర్పాటు చేయాలని ఈరోజు మందమర్రి ఏరియాలోని సివిల్ అధికారులకు వినతిపత్రం ఎస్సీకేఎస్ సిఐటియు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దూలం శ్రీనివాస్ సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ

సింగరేణి సంస్థ ఆరోగ్యంగా ముందుకు సాగాలంటే కార్మికులు ఆరోగ్యంగా ఉండాలి. రోజు రోజుకు తీవ్రంగా పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా సివిక్ కాంట్రాక్టు కార్మికులు ఎండ తీవ్రతకు డిహైడ్రేషన్ బారిన పడి ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నందువల్ల కార్మికులకు పని వేళలను ఉదయం 6:00 నుండి మధ్యాహ్నం 1:00 వరకు మార్పు చేయాలని అలాగే కార్మికులకు ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు, త్రాగడానికి చల్లటి మంచినీటి ఏర్పాటు చేసి కార్మికుల ఆరోగ్యాలను కాపాడాలని సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం సిఐటియుగా విజ్ఞప్తి చేశారు. అధికారులు కార్మికుల ఆరోగ్య దృశ్య వెంటనే స్పందించి పని వేళలు మార్చి, కార్మికులు ఎండ దెబ్బ బారిన పడకుండా ఓఆర్ఎస్, మజ్జిగ ప్యాకెట్లు విరివిరిగా సివిల్, సివిక్ కాంట్రాక్టు కార్మికులకు అందించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంప్లాయీస్ యూనియన్ సిఐటియు మందమర్రి బ్రాంచ్ కార్యదర్శి అల్లి రాజేందర్, సివిక్, సివిల్ కాంట్రాక్టు కార్మికులకు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయ ఆవరణలో దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు



వనపర్తి నేటిధాత్రి .

వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో శుక్రవారం నాడు ఆవరణలో ప్రభుత్వ బీ సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా బీసీ సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ నిరంకుశ పాలన నుంచి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా రావడానికి ప్రాణాలను పణంగా పెట్టిన యోధుడు దొడ్డి కొమురయ్య అని కొనియాడారు. ఆయన తెలంగాణ సాయుధ పోరులో తొలి అమరుడైన కొమురయ్య ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ అధికారులు ప్రజా సంఘాల నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్ రాములు యాదవ్ పెండం రాజనగరము కురుమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు

## తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య



భూపాలపల్లి నేటిధాత్రి :

జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఐడిఓసి కార్యాలయంలో దొడ్డి కొమురయ్య 96వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా యాదవ సంఘం నాయకులు మాట్లాడుతూ

కడివెండి గ్రామం జనగామ ఉమ్మడి వరంగల్ జిల్లా భూస్వాముల దోపిడీ, దొరల వెట్టిచాకి నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కడివెండి గ్రామంలో రైతు సంఘం తరపున ఉద్యమాలు చేశారు 1946 జూలై 4న జరిగిన నిరసన ప్రదర్శనలో విస్నూరు దేశ్‌ముఖ్ గుండాల కాల్పుల్లో మరణించారు.

ఈ ఘటన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటాన్ని (1946–51) తీవ్రతరం చేసింది. తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడుగా నిలిచారు అయిన ఆశయాలను కొనసాగించాలి అన్నారు ఈ కార్యక్రమంలో

యాదవ సంఘం నాయకులు కౌన్సిలర్ అప్పం కిషన్ పెంట సదానందం యాదవ్. నల్గేట్ సతీష్ యాదవ్ మూడేత్తుల రవి యాదవ్ మహేష్ యాదవ్ దాసరి రాజు యాదవ్ మెండు వెంకటస్వామి యాదవ్ గడవైన దేవేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా హనుమాన్ శిఖర కలశ ప్రతిష్టాపన



నెక్కొండ, నేటిధాత్రి:

నెక్కొండ గ్రామ శివారులోని సిక్కుల గురుద్వార ప్రాంగణంలో కొలువైన ఆంజనేయస్వామి శిఖర కలశ ప్రతిష్టాపన మహోత్సవం శుక్రవారం కన్నుల పండువగా సాగింది. మండలంలోని గుండ్రపల్లి గ్రామానికి చెందిన మనుబోతుల పూర్ణచంద్రారెడ్డి విజయలక్ష్మి దంపతులు ఆలయ శిఖరంలో కలశాన్ని సమకూర్చారు. నెక్కొండకు చెందిన అర్చక పురోహితులు బివిఎన్ శాస్త్రి, వేద జ్యోతిష పండితులు శ్రవణ్ కుమార్ శాస్త్రి, అర్చకులు గోపాలకృష్ణమూర్తి శర్మల ఆధ్వర్యంలో పూజాధి కార్యక్రమాలు సాగాయి. ఉదయం నుండి మధ్యాహ్నం దాకా ప్రత్యేక పూజలు హోమాలు నిర్వహించారు. గణపతి పూజ పుణ్యాహవాచనం నవగ్రహ అష్టదిక్పాలక పంచలోకపాలక పూజలు వాస్తు మండపారాధన, శ్రీ మహా గాలి శ్రీ మహాలక్ష్మి శ్రీ మహా సరస్వతి సమేత గౌరీ, క్షేత్రపారగా పూజలు చేశారు. ఆవాహిత దేవతలకు హోమం చేసి పూర్ణాహుతి సమర్పించారు.. శ్రీ ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజ చేసి కలశాన్ని ప్రతిష్టించి కుంబాభిషేకం చేశారు. కలశోద్వాసన ,వేద ఆశీర్వచనాలతో కార్యక్రమం ముగిసింది ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మాలదారులకు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మనుబోతుల పూర్ణచంద్రారెడ్డి దంపతులతో పాటు మనుబోతుల వీరారెడ్డి రమణారెడ్డి దంపతులు, సిక్కు గురుద్వార ప్రతినిధులు దర్బార్ సింగ్ ,ప్రేమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక



శ్రీరాంపూర్: నేటిధాత్రి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళికకార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, సురేఖమ్మ ఆదేశాల మేరకు మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 29వ డివిజన్ సంగ మల్లయ్య పల్లెలోని హనుమాన్ దేవాలయం సమీపంలో వార్డు సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ బండారి సుధాకర్, వార్డు ఆఫీసర్ శివతో కలిసి ఆయన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని ప్రజలు తమ సమస్యలను కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా సమస్యలన్నీ పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన.. ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని చేపట్టిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.



# దొడ్డి కొమురయ్య ఆశయాలు కొనసాగించాలి

## -ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి నేటిధాత్రి

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఐ.డి.ఓ.సి లో దొడ్డి కొమురయ్య జయంతిని బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ శాఖ అధికారిని ఇందిరాతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి పోరాడిన తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య అని తెలిపారు. వెట్టి చాకిరీ, దోపిడీలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడి అమరుడైన ఆయన సాహసం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గాన్ని అనుసరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాసు కౌన్సిలర్ అప్పం కిషన్ యాదవ సంఘం నాయకుడు సుధాకర్ సదానందం యాదవ్ బీసీ సంక్షేమ శాఖ అధికారులు, మున్సిపల్ కౌన్సిలర్స్, తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎస్ఆర్



భూపాలపల్లి నేటిధాత్రి:

ప్రజల రవాణా ఇబ్బందులను రాకుండా చూడడమే ప్రభుత్వ ఒక్క బాధ్యత అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు టేకుమట్ల మండల కేంద్రంలో టేకుమట్ల అంకుషాపూర్ సోమనపల్లి సుబ్బక్కపల్లి నవాబుపేట మొగుళ్లపల్లి పరకాల ఆర్టీసీ బస్సు సర్వీసును జెండా ఊపి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు, రైతులు సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను పడుతున్నారని నూతనంగా ఆర్టీసీ బస్సు సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు ఈ కొత్త బస్సు సర్వీసు ద్వారా మారుమూల గ్రామాలకు పట్టణ ప్రాంతాలతో అనుసంధానం పెరుగుతుంది విద్యార్థులకు మేలు సకాలంలో బస్సులు లేక ఇబ్బంది పడుతున్న పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇది ఎంతో ఊరటనిస్తుంది ప్రజా సంక్షేమం ప్రభుత్వ రవాణా వ్యవస్థను బలోపేతం చేస్తూ, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడకుండా ప్రజలకు సురక్షిత ప్రయాణాన్ని అందించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాజీ జెడ్పిటిసి పులి తిరుపతి రెడ్డి అన్ని గ్రామాల సర్పంచులు మాజీ ప్రజాప్రతినిధులు గ్రామ శాఖ అధ్యక్షులు యూత్ నాయకులు పాల్గొన్నారు

# మృతదేహానికి నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు.



చిట్యాల, నేటిదాత్రి :

చిట్యాల మండల కేంద్రానికి చెందిన ఓర్సు చేరాలు గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడతు ఈ రోజు ఉదయం మృతిచేందగా వారియొక్క స్వగృహం లో మృతదేహానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన లిచిట్యాల మండల బి ఆర్ ఎస్ పార్టీ యూత్ మండల అధ్యక్షులు తౌటం నవీన్ వారి వెంట బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు బుర్ర శ్రీధర్ మండల నాయకులు మేడిపల్లి శ్రీనివాస్ నేపాలి రాజేష్ గుండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట మున్సిపాలిటీలో 99 రోజుల ప్రగతి ప్రణాళిక సమావేశం



యాదగిరిగుట్ట, నేటిధాత్రి:

యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని తొమ్మిదో వార్డులో 99 రోజుల పట్టణ ప్రగతి ప్రణాళిక లో భాగంగా గ్రామసభ నిర్వహించి వార్డులో ఉన్న సమస్యల ను తెలుసుకొని మున్సిపల్ కమిషనర్ గారికి వివరణ చేస్తానని హామీ ఇచ్చిన కౌన్సిలర్ సాధునేని ధనలక్ష్మి మధుకర్ . ఇట్టి కార్యక్రమంలో వార్డు ప్రజలంతా పాల్గొని సభను విజయవంతం చేశారు. ముఖ్యంగా పలు సమస్యలు పై చర్చించడం జరిగింది. ఇందిరమ్మ ఇల్లులు, ఫ్రీ కరెంట్, లబ్ధిదారులను ఫ్రీ బస్సు, మూడు నెలల సన్నబియ్యం లబ్ధిదారులకు చేరే విధంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, మరియు పింఛన్లకు సంబంధించిన పలు విషయాలపై చర్చించడం జరిగింది, రోడ్డుపై అక్రమ నిర్మాణాలు, కాలనీలో పలు సమస్యలపై చర్చించడం జరిగింది.

# వనపర్తి లో ప్రభుత్వ ఇళ్ల స్థలాలు రాని పేద విలేకరుల కు న్యాయం చేయాలి



వనపర్తి నేటిదాత్రి

వనపర్తి లో బ్లాక్ మెయిల్ విలేకరుల వల్ల నిజాయితీగా పనిచేసే విలేకరులకు చెడ్డ పేరు వస్తుందని నిజాయితీపరు ప్రజలు అంటున్నారు గతంలో కొత్తకోట రోడ్డులో ఒక హోటల్లో ఒక విలేకరి ని యువకులు చితక బాదినట్లు అప్పట్లో సోషల్ మీడియా ద్వారా వైరల్ అయినట్లు తెలిసింది చట్టంలో అందరు సమానులేనని చట్టాన్ని కోర్టును గౌరవించాలని చట్టానికి చుట్టం ఎవరు కాదని తప్పు చేస్తే కోర్టులో నిలబడాల్సిందేనని పలువురు అంటున్నారు వనపర్తి చందాపూర్ రోడ్డులో శ్రీనివాసపూర్ శివారులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం 55 సర్వే నెంబర్లు వనపర్తి విలేకరులకు పట్టాలు పంపిణీ చేసింది మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి విలేకర్ల సంఘాల నేతల సిఫారస్ చేసినవారికి ఇళ్ల స్థలాలు కేటాయించార ని జిల్లా బీ ఆర్ ఎస్ అధికార ప్రతినిధి మాజీ మున్సిపల్ చైర్మన్ వాకిటి శ్రీదర్ అప్పట్లో పత్రిక ప్రకటన చేశారు కొంతమంది విలేకరులకు తెలుగుదేశం కాంగ్రెస్ ప్రభుత్వంలో విలేకరులకు రాజనగరం జర్నలిస్టు కాలనీలో ఇళ్ల స్థలాల పట్టాలు పొందారని తెలిసింది కొందరు జర్నలిస్ట్ కాలనీలో విలేకరులు ఇల్లు నిర్మించుకున్నారు చిట్యాల రోడ్ లో కొంతమంది విలేకరులకు బీ ఆర్ ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్ రూమ్ లో పొందినట్లు ప్రభుత్వ ప్లాట్లు డబుల్ బెడ్ రూమ్ పొందని నిరుపేద విలేకరులు ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం నుండి దాదాపు 40 మంది విలేకరులు ప్రభుత్వ పరంగా ఇళ్ల స్థలాలు పొందని వారు ఉన్నట్లు తెలిసింది టిఆర్ఎస్ ప్రభుత్వం లో అప్పట్లో నిరుపేద విలేకరి రమేష్ అప్పటి కలెక్టర్ ఇళ్లస్థలం కేటాయింనందుకు వనపర్తి కలెక్టర్ ప్రజావాణిలో అప్పటి కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఫిర్యాదు చేశారు వివిధ దినపత్రికలలో వార్త పబ్లిష్ ఆయనది అప్పట్లో విలేకరులు రమేష్ సీనియర్ జర్నలిస్ట్ పోలిశెట్టి బాలకృష్ణ శ్రీనివాస్ మరి కొందరికి ఇళ్ల పట్టాలు మాజీ మంత్రి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి పట్టాలు ఇచ్చారు వనపర్తి లో విలేకరుల సంఘాలు ఐకమత్యం లేనందు వల్ల నిజాయితీగా పనిచేసే విలేకరులకు గుర్తింపు లేకుండా పోయిందని పలువురు అంటున్నారు గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ విలేకరుల సంఘాల నేతల విలేకర్ల పేర్లు సిఫారస్ మేరకు శ్రీనివాసపూర్ లో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఇళ్ల స్థలాలు పట్టాలు అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పంపిణీ చేసిందని అప్పట్లో విలేకరుల సమావేశంలో పత్రికా ప్రకటనలు ఇచ్చినట్లు ప్రచారం జరిగింది . 55 సర్వే నెంబర్లు కొంతమంది విలేకరులు ఇళ్ల స్థలాల పట్టాలు కేటాయించినందుకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారులకు కొందరు ఫిర్యాదు చేశారు ఎమ్మెల్యే ఎన్నికల ముందు విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నేతలు విలేకరులకు అందరికీ వనపర్తి ఎమ్మెల్యే గా తూడి మెగా రెడ్డి విజయం సాధించిన తర్వాత ఇళ్ల స్థలాలు రాని విలేకరుల అందరికీ ఇళ్ల స్థలాలు రావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు అప్పట్లో ప్రచారం జరిగింది వనపర్తి లో ఇళ్ల స్థలాలు గాని ప్రభుత్వ హెల్త్ కార్డులు జిల్లా కలెక్టర్ డి పి ఆర్ ఓ ద్వారా కమిటీ ఏర్పాటుచేసి విలేకరిగా పని చేస్తున్నారా లేదా అని గుర్తించి విచారణ చేసి విలేకరులకు న్యాయం చేయాలని పలువురు విలేకరులు ఎలక్ట్రాని ప్రింట్ మీడియా విలేకరులు అంటున్నారు వనపర్తి లో పేద విలేకరులు ఇళ్ల స్థలాలు పొందని విలేకరులు ఉన్నారని వారిని గుర్తించాలని పలువురు విలేకరులు అంటున్నారు గతంలో ఇళ్ల స్థలాలు తెల్ల రేషన్ కార్డ్ ఆధారంతో పొందిన విలేకరులు ఉన్నారని వారు ఇళ్ల పట్టాలు పొందారని విలేకరులు అంటున్నారు ప్లాట్లు రాని విలేకరులకు కాంగ్రెస్ ప్రభుత్వం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి స్పందించి ప్లాట్లు రాని పేద విలేకరులకు న్యాయం చేయాలని ప్లాట్లు రాణి విలేకరులు అంటున్నారు ప్లాటు రాని జర్నలిస్ట్ హైదరాబాద్ ముఖ్యమంత్రి ప్రజా భవన్ లో దరఖాస్తు ఇచ్చినట్లు తెలిసింది రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ సిఫార్సు చేసిన లెటర్ వనపర్తి ప్రజావాణి జిల్లా కలెక్టర్ కార్యాలయం వనపర్తి లో జర్నలిస్ట్ ఇచ్చారని తెలిసింది ఇప్పటివరకు కూడా సమస్య పరిష్కార కాలేదని జర్నలిస్ట్ ఆవేదన వ్యక్తం చేశారు

# ఘనంగా (గుడ్ ఫ్రైడే)యేసు సిలువ యాత్ర



పరకాల,నేటిధాత్రి:

పట్టణంలో శుక్రవారం ఉదయం గుడ్ ఫ్రైడే సందర్భంగా కారుణ్య యేసు కథోలిక ప్రార్థన మందిరం ఆధ్వర్యంలో యేసు సిలువ యాత్ర కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాదర్ రెవరెండ్ బాలరాజు నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా యేసు క్రీస్తు అనుభవించిన శ్రమలు, త్యాగాన్ని స్మరించుకుంటూ భక్తులు సిలువను మోస్తూ పట్టణంలోని ప్రధాన రహదారుల గుండా ప్రదర్శనగా నడిచారు. ప్రార్థనలు,భజనలు, బైబిల్ పఠనాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. పట్టణంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో క్రైస్తవ భక్తులు పాల్గొని యాత్రను విజయవంతం చేశారు. యేసు క్రీస్తు మానవాళి కోసం చేసిన త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ శాంతి,ప్రేమ,సేవ భావాలను అనుసరించాలని ఫాదర్ బాలరాజు తన సందేశంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పట్టణంలో భక్తి పరవశాన్ని నింపుతూ గుడ్ ఫ్రైడే సందేశాన్ని ప్రజల్లో విస్తరించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను,మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ మడికొండ. సంపత్ కుమార్,సిస్టర్ మెరీన్, బొచ్చు. జాన్సన్,చంద్రశేఖర్, కిషన్,అరికెల్ల దశరథం, నాగేల్లి సుగుణ,యువతి, యువకులు,సంఘస్తులు, పట్టణ ప్రజలు,అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## మొగుళ్లపల్లి సర్పంచ్ చాట్ల విజయ రవీందర్

మొగుళ్లపల్లి ,నేటిధాత్రి:

ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక తాము పాలకులం కాదని సేవకులం అన్న భావనతో ప్రజల ఆంక్షలు అవసరాలకే కేంద్ర బిందువుగా నిత్యం శ్రమిస్తున్నామని సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ తెలిపారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా రాష్ట్రమంతా గ్రామ సభలు నిర్వహిస్తున్నాయి తెలంగాణలో ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించి రెండు సంవత్సరాల పైబడి పూర్తి అయిందని రాష్ట్రంలోని ఆర్థిక సవాళ్లు అధిగమిస్తూ గత పాలకులు తప్పిదాలను సరిచేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు ప్రజాపాలన ప్రణాళికసమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మొగుళ్లపల్లి తహసిల్దార్ పాల్గొని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రభుత్వ పథకాలపై అవగాహన



కల్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన ప్రజా ప్రభుత్వమని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో భూపాలపల్లినియోజకవర్గం ఎంతగానో అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషి ఎంతగానో ఉందని ప్రజా . ప్రభుత్వం అందిస్తున్న ప్రతి పథకాన్ని అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని, అందుకు తమ పూర్తి సహకారం ఉంటుందని అన్నారు.

ఇందిరమ్మ పాలనలో ప్రజలకు పథకాలు అందుతున్నాయని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ ఎర్రబెల్లి హిమబిందు కోటేశ్వరరావు వార్డ్ సభ్యులుఅధికారి, మహిళా సంఘాలు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుల ఉపాధిని దెబ్బతీయొద్దు

## రూ.105 కోట్ల టెండర్ రద్దుతో కార్మికులు ఆందోళన






నర్సంపేట,నేటిధాత్రి:
ప్రభుత్వం టెస్కో (తెలంగాణ చేనేత సహకార సంఘం)కు ఏటా ఇచ్చే ఆర్డర్లను రద్దు చేయడం సమంజసం కాదని రాష్ట్ర చేనేత ఐక్య వేదిక మీడియా కార్యదర్శి లింగమూర్తి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్ణయంపై అసహనం వ్యక్తం చేశారు. 2026-27 విద్యా సంవత్సరానికి విద్యార్థుల యూనిఫామ్ తయారీ కోసం టెస్కోకు ఇవ్వాల్సిన రూ. 105.54 కోట్ల ఆర్డర్‌ను రద్దు చేయడం చేనేత కార్మికుల ఉపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. వివిధ సంక్షేమ శాఖల నుంచి వచ్చే ఆర్డర్లు కూడా నిలిపివేయడంతో కార్మికులు ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. దశాబ్దాలుగా విద్యాశాఖ, సంక్షేమ శాఖల పరిధిలోని విద్యార్థులకు దుస్తులు తయారీ బాధ్యతను చేనేత సహకార సంఘాలు నిర్వహిస్తున్నాయని, అయితే ప్రస్తుతం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో వారికి ఉపాధి లేకుండా పోయిందని విమర్శించారు. ప్రతి ఏడాది జనవరిలో వచ్చే ఆర్డర్లు ఏప్రిల్ నెలకు చేరుకున్నా రాకపోవడంతో కార్మికులు ఆదాయం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల యూనిఫామ్ ఆర్డర్లను ప్రైవేట్ సంస్థలకు అప్పగించే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 393 చేనేత సహకార సంఘాల్లో ఇప్పటికే సరిపడా పని లేక కార్మికులు ఇబ్బందులు పడుతుండగా, ప్రభుత్వం కూడా ఆర్డర్లను నిలిపివేయడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి టెస్కోకు ఆర్డర్లు కేటాయించేలా నిర్ణయం తీసుకోవాలని, అలాగే వివిధ శాఖల నుంచి వచ్చే పనులను చేనేత సంఘాలకు అప్పగించి వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని లింగమూర్తి కోరారు.

# ఘనంగా గుడ్ ఫ్రైడే

మంగపేట, నేటిధాత్రి :
మంగపేట మండలం రాజుపేట గ్రామంలో పునీత ఫ్రాన్సిస్ జేవియార్ చర్చ్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 3 వ తారీఖున గుడ్ ఫ్రైడే సందర్భంగా క్రీస్తు పాట్ల శ్రమల చరిత్రను సజీవ సిలువ మార్గం ద్వారా రూపొందించారు. క్రైస్తవ సంఘం నిజమైన దేవుడు క్రీస్తు ప్రభువు అని, విశ్వసించిన ప్రతి ఒక్కరు నిత్యజీవం పొందుతారని వారి పాపముల నుంచి రక్షించబడతారని అదే విధంగా తిరిగి పరలోక రాజ్యంలో చేరటానికి ప్రభువే స్వయంగా ప్రజల యొక్క పాపములను అతని మీద వేసుకొని సిలువ మరణం ద్వారా వారికి నిత్య జీవితాన్ని ప్రసాదించారని వారి యొక్క విశ్వాసాన్ని ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమం ఫాదర్ చరణ్ ఆధ్వర్యంలో



ఆర్ఎంసి సిస్టర్స్ మరియు రాజపేట సంఘ పెద్దలు కాటూర్, మల్లారం విశ్వాసులు యువతి యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

నర్సంపేట,నేటిధాత్రి:
ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుతున్నాయా అనే విషయాన్ని పరిశీలించేందుకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద శుక్రవారం నర్సంపేటలోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రి వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, ఔషధాల లభ్యత, శుభ్రత, రోగుల సౌకర్యాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించారు. రోగులతో మాట్లాడి వారికి అందుతున్న చికిత్సపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలో శుభ్రతను కచ్చితంగా పాటించాలనీ, రోగులకు



సమయానికి మెరుగైన వైద్య సేవలు అందించాలనీ సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, సిబ్బంది విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట ఆర్డీవో ఉమారాణి, ఆసుపత్రి పర్యవేక్షకులు కిషన్ నాయక్, డాక్టర్లు, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలలో మాజీ ఎంపీ రావుల



వనపర్తి నేటిదాత్రి .
తెలంగాణ భవన్ లో జరిగిన దొడ్డికోమరయ్య జయంతి వేడుకలలో శాసనమండలి ప్రతిపక్షనేత బీ ఆర్ ఎస్ మధుసూదనాచారి వనపర్తి మాజీ ఎమ్మెల్యే,మాజీ ఎంపీ బీ ఆర్ ఎస్ తెలంగాణ రాష్ట్ర పార్టీ ప్రధానకార్యదర్శి రావుల చంద్రశేఖర్ రెడ్డి నేతలు కురువ విజయ్ కుమార్ తదితర నాయకులు పాల్గొన్నారని రావు ల శిష్యులు ఎం డి గౌస్ ఒక ప్రకటన లో తెలిపారు

# ఏసుక్రీస్తు ప్రాణాలను త్యాగం చేసిన రోజును స్మరించుకుంటున్న క్రైస్తవులు

మొగుళ్ళపల్లి నేటిధాత్రి:
భూపాలపల్లి జిల్లా మొగుళ్ల పెల్లి మండల కేంద్రంలో గుడ్ ఫ్రైడే ను పురస్కరించుకొని శుక్రవారం చర్చిలో క్రైస్తవులు భక్తిశ్రద్ధలతో ఇవాళ గుడ్ ఫ్రైడే జరుపుకుంటూ ఉన్నారు ఏసుక్రీస్తు ప్రాణాల త్యాగం చేసిన రోజుగాప్రత్యేక ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా సంఘస్తులు మాట్లాడుతూ క్రైస్తవ సంఘ నిజమైన దేవుడు క్రీస్తు ప్రభువు అని విశ్వసించిన ప్రతి ఒక్కరూ నిత్య జీవనం పొందుతారని వారి పాపముల నుంచి రక్షింపబడతారని అదే విధంగా తిరిగి పరలోక రాజ్యంలో చేరటానికి ప్రభువే స్వయంగా ప్రజల యొక్క పాపాలను అతని మీద వేసుకొని సిలువ మరణం ద్వారా వారికి నిత్య జీవితాన్ని ప్రసాదించాలని వారి యొక్క విశ్వాసాన్ని ప్రదర్శించడం జరిగింది క్రీస్తు పాట శ్రమల చరితను సజీవ సిలువ మార్గం ద్వారా రూపొందించారు చర్చి ఫాదర్ మాట్లాడుతూ క్రీస్తు



త్యాగమే మనకు రక్షణ క్రైస్తవులకు వాక్య సందేశాన్ని అందిస్తూ గుడ్ ఫ్రైడే విశిష్టతను వివరించారు క్రీస్తు చూపిన సేవ మార్గంలో నడుస్తూ పేదలకు సహాయం చేయాలని దేశాన్ని వీడి ప్రేమతో మెలగాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో చర్చి కమిటీ సభ్యులు సంఘ సభ్యులు క్రైస్తవులు పాల్గొనగా చర్చి ప్రాంగణం క్రీస్తు నామస్మరణతో మారు మోగింది

# ప్రజాపాలనా గందరగోళంలో

# ప్రజలు నిద్రవస్థలో ఎంపీడీఓ కార్యాలయం

## పైడిపెల్లి పృథ్విరాజ్ గౌడ్ బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్

హన్మకొండ :నేటిధాత్రి
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి నివేదిక కార్యక్రమం ప్రజల సమస్యలను పరిష్కరించే కార్యక్రమంగా కాకుండా కేవలం ప్రచార కార్యక్రమంగా మారిపోయిందని మండల ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని అన్నారు. ప్రభుత్వం 99 రోజుల్లో ప్రతి గ్రామంలో ఇందిరమ్మ కమిటీల ద్వారా లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసినట్లు చెప్పుకుంటున్నా, ఇండ్ల నిర్మాణం మాత్రం నత్తనడకన సాగుతోంది. మంజూరైన లబ్ధిదారులు వ్యక్తిగత కారణాలతో ఇల్లు నిర్మించుకోలేకపోతే, ఆ అవకాశం మరో అర్హుడైన దరఖాస్తుదారునికి ఇవ్వాల్సిన బాధ్యత మండల అధికారులపై ఉంది. కానీ మండల ఆఫీసుల చుట్టూ చెప్పులు అరిగేలా తిరిగినా అధికారులు స్పందించకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనం. దీనికి ప్రధాన కారణం అవగాహన లేని ఇందిరమ్మ కమిటీలేమండల గృహ జ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్తు (జీరో బిల్లు) ఎంతమందికి లభించింది అనే విషయంపై స్పష్టత లేదు. ప్రజలు దరఖాస్తులు చేసుకున్నప్పటికీ, అధికారులు పట్టించుకోకపోవడంతో అర్హులైన లబ్ధిదారులు నష్టపోయారు. దీనికి బాధ్యత ఎవరు తీసుకుంటారు?
వితంతువులు, వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు పెన్షన్ల కోసం ఎన్నిసార్లు దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటికీ మంజూరు కాకపోవడం బాధాకరం. పేదల కోసం ఉన్న
పథకాలు పేదలకు అందకపోవడం ప్రభుత్వ వైఫల్యమే.



పారదర్శకత కలిగిన ప్రభుత్వం అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలో కొన్ని గ్రామాలకు మాత్రమే ఈజీఎస్ నిధులు మంజూరు చేసి, మరికొన్ని గ్రామాలను పూర్తిగా పక్కన పెట్టడం సవతి ప్రేమ కాదా? ఈ వివక్ష వెనుక ఉన్న అంతర్యం ఏమిటో ప్రభుత్వం ప్రజలకు చెప్పాలి.
ఇటీవల నిర్వహించిన ప్రజా పాలన -- ప్రగతి నివేదిక కార్యక్రమాల్లో ప్రజలు తక్కువగా, ప్రభుత్వ ప్రతినిధులు ఎక్కువగా కనిపించడం ఈ కార్యక్రమం ప్రజల కోసం కాదని, కేవలం ప్రభుత్వ ప్రచారం కోసమే నిర్వహిస్తున్నారని స్పష్టంగా తెలుస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రచారం మానేసి, ప్రజల సమస్యలు పరిష్కరించడంపై దృష్టి పెట్టాలని డిమాండ్ చేస్తున్నాము.
లేకపోతే ప్రజల తరఫున పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతం అన్నారు.

# మెస్సీయ అగ్నిజ్వాల మినిస్ ఆద్వర్యంలో ఘనంగ నిర్వహించిన పస్కా పులియని రోట్టెల పండుగ.

కారేపల్లి నేటిధాత్రి:
ఖమ్మంజిల్లా సింగరేణి మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లోని మెస్సీయ అగ్ని జ్వాల మినిస్ట్రీస్ వారి ఆద్వర్యంలో ప్రార్థన మందిరంలో పస్కా పులియని రొట్టెల పండుగను ఘణంగ నిర్వహించిన సంఘస్తులు బ్రదర్ ఎజే స్టీఫెన్ పాల్. మందిర ఆవర్ణంలో ప్రార్థనలు రెండు రోజులు నిర్వహించారు. ఏసుక్రిస్తు సిలువలో పలికిన ఏడు మాటల గురించి తండ్రి విరేమి చేయుచున్నారో వీరేరుగరు గనుక వీరిని క్షమించుడి. పండుగలో కారేపల్లి ఖమ్మం ఇల్లందు మహబూబాబాద్ పేరుపల్లి తదితర ప్రాంతాలనుండి సంఘస్తులు పాస్టర్స్ షాలెంరాజు గేట్ కారేపల్లి స్టీఫెన్ పాల్ గారు మెసేజ్ వివరించడం జరిగింది మానవుని పాపాల నిమిత్తము ఏసుక్రీస్తు సిలువలో తన ప్రాణము పెట్టి ప్రతి మనిషిని కాపాడాలని దేవుడు సంకల్పించాడు. అంతేకాకుండా మెస్సియా మనుషులందరినీ ప్రేమించిన దేవుడు ఒకరినొకరిని ప్రేమ కలిగి ఇతరులను




క్షమించాలని శాంతియుతంగా తన జీవితాలను గడపాలని లోకంలో ఉన్న మనుషులందరి కొరకు ఏసుక్రీస్తు శిలువలో ప్రాణం పెట్టి ఆయన రక్తం చేత మనిషి పాపాలను కడిగి పరిశుద్ధపరిచిన దేవుడు ప్రతి మనిషి బాగుండాలని ప్రపంచ దేశాలు బాగుండాలని రాష్ట్రాలు బాగుండాలని ప్రజలందరూ ప్రేమ కలిగి జీవించాలని కృపను ప్రేమ అనురాగాలు కలిగి సహకారంగా ఉండాలని అందరు ఐక్యత కలిగి ప్రేమతో జీవించాలని ఆయన లోకానికి వచ్చినటువంటి గొప్ప దేవుడు ప్రజలందరి దీవించబడాలని పరిశుద్ధ గ్రంథం లోని మాటలు వివరించి ఏసుక్రీస్తు గురించి సందేశాన్ని అందించడం జరిగిందనీ చెప్పడం జరిగింది. ప్రజలందరూ సుఖశాంతులతో దీవించాలని ఏసుక్రీస్తు ప్రేమ సందేశాన్ని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ గేట్ కారేపల్లి శాలెం రాజు సురేష్ కుమార్ గరికపాడు మధు మాదారం గాడ్సన్ ఇల్లందు తదితరులు పాల్గోని పండుగను ఘణంగ

# వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలి

## కురుమ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షుడు బుడిగొండి బిక్షపతి డిమాండ్

నర్సంపేట,నేటిధాత్రి:
వరంగల్ ఎయిర్‌పోర్ట్‌కు తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య పేరు పెట్టాలని నర్సంపేట డివిజన్ కురుమ సంక్షేమ సంఘం అధ్యక్షుడు బుడిగొండి బిక్షపతి ప్రభుత్వాన్ని కోరారు. దొడ్డి కొమురయ్య జయంతిని డివిజన్ కురుమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల స్థూపం నుంచి అంబేద్కర్ సెంటర్ వరకు కురుమ సంఘం నాయకులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్‌కు ఉన్న పేరు ప్రఖ్యాతలతో సమానంగా తెలంగాణలో దొడ్డి కొమురయ్య గొప్ప వీరుడని



కొనియాడారు. తెలంగాణ భగత్ సింగ్‌గా పేరుపొందిన దొడ్డి కొమురయ్య వారసులమై మనమంతా కులాభివృద్ధి కోసం సంఘటితమై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమురయ్య పోరాట చరిత్రను నేటి తరానికి పరిచయం చేయడంలో ప్రతి ఒక్కరూ కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు. అలాగే దొడ్డి కొమురయ్య చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చేందుకు కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు అల్లి రవి, అమ్మ రాజేష్, కంకల రాజు, కంచు రాజు, పోతరాజు బాబు, కోరె కుమారస్వామి, కుండె రాజు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# కుల మతాలను రెచ్చగొట్టే బీజేపీ పార్టీకి తెలంగాణలో అవకాశం లేదు.

- టీపీసిసి ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్
- ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం....
- ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు.
- కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి...
- కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి
- పార్టీ కోసం కష్టపడ్డ వారికి సరైన గుర్తింపు రావడం లేదు
- మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు...

రామకృష్ణాపూర్, నేటిధాత్రి:
మంచిర్యాల జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ సర్వసభ్య సమావేశం క్యాతన్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎన్ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. సభ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వోడ్నాల శ్రీనివాస్ వ్యవహరించారు. సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావద్, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ లు హాజరయ్యారు. టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంచిర్యాల జిల్లాలో ఇటీవల నూతనంగా నియమితులైన మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి తో పాటు నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన సభ్యులకు మంత్రులు నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. బిఆర్ఎస్ నిర్బంధ పాలనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చాలా ఇబ్బందులు పడ్డారని, అక్రమ కేసులు సైతం అనుభవించారని అన్నారు. కార్యకర్తల వల్లే ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, దేశంలో కాంగ్రెస్ పార్టీకి గొప్ప చరిత్ర ఉందని



తెలిపారు. 65 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో, టిడిపి పాలనలో చేయలేని అప్పులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏండ్లలో రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని ఆరోపించారు. కెసిఆర్ హయాంలో 8 లక్షల కోట్ల అప్పులు దాటాయని అప్పులకు వడ్డీలు కడుతూనే సంక్షేమ పథకాలు అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో బియ్యం అక్రమ స్మగ్లింగ్ జరిగిందని బిఆర్ఎస్ నాయకులు వేల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించారని దుయ్యబట్టారు. శ్రీరామచంద్రుడు బిజెపి పార్టీ జాగీరుల ప్రచారం చేసుకుంటున్నారని,మతాల పేరిట రాజకీయాలు చేస్తున్నారని ,రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో పేద ప్రజలకు సన్నబియ్యం అందిస్తుందని అన్నారు. బిజెపి పార్టీ దేశవ్యాప్తంగా సన్నబియ్యం ఎందుకు పంపిణీ చేయడం లేదో తెలపాలని అన్నారు. రాష్ట్రాన్ని దోచుకున్న సొత్తులో కెసిఆర్ కుటుంబంలో తగాదాలు జరుగుతున్నాయని అన్నారు. కుల మతాలను రెచ్చగొట్టే బిజెపి పార్టీకి తెలంగాణలో అవకాశమే లేదని తేల్చి చెప్పారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇప్పుడిప్పుడే గాడిలో పెడుతున్నామని, సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలతో విదేశీ పెట్టుబడులు వస్తున్నాయని అన్నారు.

**ఆర్థిక ఇబ్బందులు ఎదురైన సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం...**

**ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు...**



తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా సరే సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, ఎన్నికలకు ముందు ఇచ్చిన 6 గ్యారంటీల పథకాలను అమలు చేస్తున్నామని ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామని అన్నారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ కుటుంబం త్యాగాల కుటుంబమని, కాంగ్రెస్ పార్టీ కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణాలు సైతం అర్పించారని గుర్తు చేశారు. ప్రధానమంత్రి పదవి అవకాశం వచ్చినా సరే సోనియా గాంధీ చేపట్టలేదని అన్నారు. పార్టీలో కష్టపడ్డ వారికి పదవులు వస్తాయని, పార్టీ గుర్తింపు ఇస్తుందని తెలిపారు.

**కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలి....**

**కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి.**

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. పార్టీలో సీనియార్టీ ప్రాతిపదికన పదవులు ఇస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసే వ్యక్తులకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అన్ని పార్టీల్లో గ్రూప్ రాజకీయాలు ఉంటాయని అవి అన్ని పక్కన పెట్టి పార్టీ కోసం పని చేయాలని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ 10 ఏండ్లు చేసిన అరాచకాలను కాంగ్రెస్ పార్టీ ఎత్తి చూపిందని, కాంగ్రెస్ పార్టీ పై ,ప్రభుత్వం పై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలను ప్రతి ఒక్కరు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. గత బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని, కాలేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ పథకాల్లో భారీ అవినీతి జరిగిందని, వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అప్పుల రాష్ట్రంగా మిగిల్చారని మండిపడ్డారు.

**పార్టీ కోసం పనిచేసిన వారికి సరైన గుర్తింపు రావడం లేదు..**

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు...**

కొత్తగా వచ్చిన వారు వేదికల మీద కూర్చుంటే కాంగ్రెస్ బతకదని గుర్తించుకోవాలని మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అన్నారు. కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలంటే పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను గుర్తించాలని, కొత్తగా చేరిన వారిని ముందు వరసలో నిలబెట్టి కరుడుగట్టిన కాంగ్రెస్ కార్యకర్తలను అవమానించొద్దని అన్నారు. అధికారం ఉందని వచ్చిన వారు అధికార మార్పిడి జరిగితే ఎవరూ ఉండరని, ఎన్ని కష్టాలు ఎదురైనా కాంగ్రెస్ లో పనిచేసిన కార్యకర్తలను గుర్తించి సముచిత స్థానం కల్పించి, గౌరవించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ పార్టీ కోసం అహర్నిశలు పనిచేశామని, గత ప్రభుత్వ హయాంలో అనేక ఇబ్బందులు పడ్డామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో పార్టీ కోసం కష్టపడ్డ వారికే అవకాశం ఇస్తేనే మళ్లీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే అవకాశం ఉందని, ఇది గుర్తించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువతలో రాజకీయ 'పవనాలు'



యువత రాజకీయాల్లోకి రావాలని, పాలితులుగా ఉండకుండా పాలకులుగా వారు ఎదగాలని ప్రతీ ఒక్కరూ ఆకాంక్షిస్తారు. కానీ, ఆచరణలో ఆ దిశగా యూత్‌ను చైతన్య పరిచి రాజకీయ రంగంలో వారు ముందుకు సాగేలా ప్రోత్సహించే వారు కొద్ది మందే. ముఖ్యంగా యువతలో రాజకీయ చైతన్యం నింపుతూ.. తమదైన గమ్యం చేరుకునేలా ప్రోత్సాహం అందించడం కీలకం. ఆ దిశగా వారి అడుగులు పడేలా ప్రముఖ సినీ నటుడు, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తన వంతు ప్రోత్సాహం ఇస్తున్నారని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. తన జనసేన పార్టీలో యువతకు ప్రాధాన్యమిస్తున్నారు. సంప్రదాయ రాజకీయ పార్టీలకు ఉండే భావజాలానికి భిన్నంగా తన పార్టీలో జనసైనికులకు తమదైన పంథాలో ప్రయాణం కొనసాగించేలా దిశానిర్దేశం చేస్తున్నారు. ఫలితంగా యువతలో రాజకీయ చైతన్యం పెరుగుతున్నది. ముఖ్యంగా తెలుగు రాష్ట్రాలలో పొలిటికల్‌గా జర్నీ చేయాలని యువతీ యువకులు నడుం బిగుస్తున్నారని చెప్పొచ్చు. జనసేన పార్టీలో జనసైనికులుగా తమ రాజకీయాన్ని షురూ చేయాలనే యువత పెద్ద ఎత్తున ఆసక్తి చూపుతున్నది.

## విలక్షణశైలి పవన్ సొంతం

అధికార వికేంద్రీకరణ, పర్యావరణ పరిరక్షణ, సుపరిపాలన వంటి అంశాలతో పాటు దేశభక్తి గురించి నినదించే నాయకుడిగా పవన్ పేరు సంపాదించుకున్నారు. ముఖ్యంగా యువత అభిమానించే లీడర్‌గా పవన్ ఎమర్జ్ అయ్యారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగానూ ఆయన సినీ నటుడిగా ఫుల్ ఫేమస్. గూగుల్‌లో ఆయన గురించి నెటిజన్లు ఎక్కువగా సెర్చ్ చేయడంతో గూగుల్ పాపులర్ పర్సన్‌గా యాక్టర్స్ కేటగిరీలో రికార్డుకెక్కారు. ఇక దేశంలో.. తెలుగు రాష్ట్రాలలోనే కాదు ఆ మాటకొస్తే.. దక్షిణాదియే కాదు.. యావత్ భారతదేశంలోనూ ఆయనకు పలుకుబడి ఉంది. దేశ ప్రధాని నరేంద్ర మోడీ చెప్పినట్లు ఆయనకొక 'తుఫాను'లాగా ముందుకెళ్లగలరు. హండ్రెడ్ పర్సెంట్ స్ట్రైక్ రేట్‌తో దేశరాజకీయాల్లో ఆయన చరిత్ర సృష్టించారు.

## దేశభక్తికి మారుపేరు

'అంత కలిపి నేను పిడికెడు మట్టే కావచ్చు. కానీ నేను ఒకసారి తలెత్తి చూస్తే ఒక దేశపు జెండాకు ఉన్నంత పొగరుంది' అంటూ అశేష అభిమానులను ఉద్దేశించి పవన్ చెప్పే మాటలు ప్రతీ ఒక్కరిలో ఉత్సాహాన్ని , దేశభక్తిని నూరిపోస్తాయి. ముఖ్యంగా యువతను ఉద్దేశించి.. 'కలలు కను' అంటూ గుంటూరు శేషేంద్ర శర్మ, బాలగంగాధర్ తిలక్ కవితలను ఉటంకింస్తూ..భావోద్వేగంతో పవన్ చెప్పే మాటల యువతను ఉత్తేజితం చేస్తున్నాయి. ప్రస్తుతం పాలనాపరంగా డిప్యూటీ సీఎంగా సేవలందిస్తూనే.. నటనాపరంగానూ కుదిరినంతలో సినిమాలు చేస్తూ.. ఒకే సమయంలో నటుడిగానూ, నాయకుడిగానూ.. జోడు గుర్రాల మీద స్వారీ చేస్తూ.. ప్రజల్లో ఉన్నారు. జనసేన అధినేతగా ఉన్న పవన్ కల్యాణ్.. ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి అత్యంత ఆత్మీయుడిగా ఉన్నారు. ఆయన

**భవిష్యత్తులో దేశ**

రాజకీయాల్లో కీలక పాత్ర పోషించే అవకాశాలు మెండుగానే కనిపిస్తున్నాయి. ఆయన తనను తాను తెలుగు రాష్ట్రాలకే పరిమితం చేసుకోకుండా దక్షిణ భారతదేశంతో పాటు ఉత్తర భారతంలోని వివిధ అంశాలపైన మాట్లాడటం చూస్తుంటే.. యువతలో రాజకీయ చైతన్యం కలిగించేలా.. వారికి జనసేనను ఒక రాజకీయ వేదికగా అందించేందుకు గేట్లు తెరిచే ఉంచినట్లు స్పష్టమౌతున్నది. ఇక దక్షిణ భారతాన అయితే ఇప్పటికే పలువురు సినీ నటులు వెండితెరను వదిలి రాజకీయ రణరంగాన సంచలనాలు సృష్టించారు. ఆ కోవకు చెందిన నాయకుడిగా పవన్ కల్యాణ్ నిలిచారు.

అయితే, పవన్ తనదైన శైలిలో స్వయం ప్రకాశితుడిగా, పడి లేచిన కెరటం లా రాజకీయ రంగంలో ముందుకు సాగుతున్నారు. ఆయన భాషలోనే మరో మాటలో చెప్పాలంటే.. 'ఎక్కడ నెగ్గాలో కాదు..ఎక్కడ తగ్గాలో తెలిసిన వాడు గొప్పవాడు' అనే సినీ డైలాగ్‌ను రియల్ లైఫ్‌లోనూ పవన్ ఫాలో అవుతున్నట్లున్నారు. యువత రాజకీయాల్లోకి రావాలని అందులో.. బలమైన భావజాలం, సిద్ధాంతం, దేశం పట్ల ప్రేమతో, దేశభక్తితో కూడిన పార్టీగా ఉన్న జనసేనలోకి యువత పెద్ద ఎత్తున రావాలని.. నవ భారత నిర్మాణానికి అడుగులు పడాలని ఆశిస్తున్నా.



లింగబత్తిని కృష్ణ,
జర్నలిస్ట్,
సెల్:9701923260.

# సాయుధ పోరాట చైతన్య జ్వాల దొడ్డి కొమరయ్య



భూపాలపల్లి నేటిధాత్రి:
దొడ్డి కొమరయ్య అప్పటి జనగామ తాలూకా కడవెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో 1927 ఏప్రిల్ 3న జన్మించారు. నిజాం పాలన కాలంలో పల్లె ప్రజల బ్రతుకులు దుర్భరంగా ఉండేవి. కడవెండి ప్రజలు దొరల దాక్షాన్యాలపై ఆధారపడేవారు. భూమిపై, పంటపై, పనులపై చివరకు పారే నీళ్లపై కూడా హక్కులు ఉండేవి కావు. శిస్తులు దారుణంగా ఉండేవి. పటేల్, పట్వారిలా దుర్మార్గాలతో ప్రజలు విసిగిపోయి ఉన్నారు వారిలో కొమురయ్య ఒకరు ఒక ప్రక్క హైదరాబాద్ నిజాం అధికారులు, మరో ప్రక్క స్థానిక దొరల పీడనాలు భరించలేక జనం తిరగబడ్డారు. ఆంధ్ర మహాసభ నాయకుల మద్దతు కూడా తోడైంది దొర విసునూర్ దేశ్ ముక్ రామచంద్రారెడ్డి అతని తల్లి జానకమ్మ ఆకృత్యాలకు వ్యతిరేకంగా యువత అనేక సంఘాలను ఏర్పాటు చేసుకుంది. అందులో గుతుపల సంఘం, వడిసెల సంఘం, కారంపొడి సంఘాల క్రింద జనం జమ అయ్యారు కడవెండి గ్రామంలో 1946 జులై 4న దేశ్ ముక్ తొత్తులకు, రజాకాలకు వ్యతిరేకంగా గుతుపల సంఘం తిరుగుబాటును లేవనెత్తింది. దొడ్డి కొమురయ్య నాయకత్వంలో ముందుకు ఊరికింది. ఊరేగింపు చేసుకుంటూ ర్యాలీగా దొర గడి దగ్గరకు చేరగానే రజాకార్లు, దొర బంట్లు గడి లోపల నుండి జనం పైకి కాల్పులు జరిపారు ఆ ఆందోళనలో ముందు వరుసలో ఉన్న దొడ్డి కొమరయ్య కడుపులోకి తూటా దూసుకెళ్లి ఆ యువ నాయకుడు అక్కడికక్కడే మరణించాడు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరుడు గా చరిత్ర పుటలలోకి ఎక్కాడు. అప్పటికి అతనికి నిండా 20 ఏళ్లు కూడా లేవు అసలే ఆగ్రహంతో ఉన్న జనం నిప్పు కనికల్లా మండిపోయారు. కొమురయ్య త్యాగం వారికి స్ఫూర్తినిచ్చింది. ఆగ్రహం కట్టలు తెంచుకొని చుట్టుపక్కల నుండి జనం కెరటాల వెల్లువెత్తారు. ఆంధ్ర మహాసభకు జై సంఘం వర్ధిల్లాలి కమ్యూనిస్టు పార్టీకి జై దేశ్ ముక్ దౌర్జన్యాలు నశించాలి అంటూ జనం నినదించారు. గడి నేల మట్టం అయింది వేల మంది ప్రజలు కొమురయ్యకు జోహార్లు అర్పిస్తూ అంతిమయాత్రలో పాల్గొన్నారు కొమురయ్య త్యాగంతో మొదలైన పోరాటం హైదరాబాద్ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించింది. ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీగా అవతరించింది. ఎందరో నేతలు రైతులతో భుజం భుజం కలిపి తుపాకులు ఎక్కుపెట్టారు దున్నేవాడిదే భూమి అనే నినాదం మారుమోగింది. భూస్వామ్య వ్యవస్థలోని సమస్త అవలక్షణాలపై దాడి జరిగింది. రైతు సంఘాలు గ్రామాల్లో ఎర్రజెండలు పాతారు. లక్షల ఎకరాల భూమిని భూమి లేని పేదలకు పంచారు భూమి దూరం అయిన రైతులు, దొరల దోపిడితో సర్వం కోల్పోయిన రైతాంగం తమకు దక్కిన జానెడు భూమిని చూసుకొని మురిసిపోయారు. ఎర్రజెండాలను అక్కున చేర్చుకున్నారు. దొడ్డి కొమరయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక .ఆయన జయంతి సందర్భంగా ఆయనను గుర్తు చేసుకుంటూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలి పసుల వినయ్ కుమార్ ప్రోగ్రెసివ్ స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు

# ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శి వీణవంక

## జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదాసు సునీల్



వీణవంక,నేటిధాత్రి:
వీణవంక గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో జరిగిన గ్రామసభలో భాగంగా ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ప్రజలతో ఎలాంటి సంబంధం లేకుండా తూ తూ మంత్రంగా వ్యవహరి స్తున్నారు. ఎవరికి వారే యమునా తీరం అన్నట్టు వారికి వారే నచ్చినట్టుగా నడుచుకుంటూహొహొగ్రామ సభను నిర్వహించారు. ఇటు అధికారులు కూడా కార్యక్రమం పూర్తి కాకముందే సభను వదిలి వెళ్లడం జరిగింది.సంక్షేమ పథకాల అమలు, ఇంది రమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, స్థానిక సమస్యల పరిష్కారంపై సమీక్ష పట్టడం జరుగుతుంది. ఈ 99 రోజుల కార్యా చరణ ద్వారా ప్రజలకు పాలనను మరింత దగ్గర చేయడం, సమస్యల పరిష్కారం. స్థానిక సమస్యలను గుర్తించి,అభివృద్ధి పనులకు ప్రణాళికలు,రూపొందించ డం. ప్రజలు ప్రశ్నిస్తే ప్రశ్నలకు సమాధానం చెప్పలేము అని,ఏకపక్షంగా వ్యవహరించి సభను నిర్వహించారు. కనీసం ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా వ్యవహరిస్తున్న కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని పై అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

# ప్రజా పాలన పేరుతో ప్రభుత్వ నిధులు దుర్వినియోగం

## సిపిఎం పార్టీ జమ్మికుంట పట్టణ కార్యదర్శి దండిగారి సతీష్ ఆరోపించారు




జమ్మికుంట, నేటిధాత్రి:
జమ్మికుంట పట్టణానికి సంబంధించిన 30 వార్డులో పారదర్శకంగా వార్డు సభలు నిర్వహించలేదని మొక్కుబడి కార్యక్రమంగా నిర్వహించారని పట్టణంలోని అనేక సమస్యలు పేరుకుపోయి ఉన్నాయని, ఏయే వార్డులలో ఏ సమస్యలు ఉన్నాయో ఈ వార్డు సభల సందర్భంగా గుర్తించి వాటిని పరిష్కరించేందుకు ఆ వార్డులో ఉన్న ప్రజలను భాగస్వామ్యం చేయాలని అలా కాకుండా 99 రోజుల ప్రణాళిక అంటూ మొక్కుబడి కార్యక్రమంగా ఒకే పార్టీకి సంబంధించిన కార్యకర్తలు లేదా ఆయా కౌన్సిలర్ల కనుసన్నాలలో మాత్రమే వార్డు సభలు నిర్వహించారు తప్పితే,

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకున్నటువంటి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో ఆ పార్టీకి సంబంధించిన మున్సిపల్ చైర్మన్ కానీ, కౌన్సిలర్లు కానీ అంతగా పట్టింపు లేనట్లు వ్యవహరిస్తున్నారని తెలిపారు.

జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో డ్రైనేజీ సమస్యలు అలాగే కోతుల బెడద, ప్రధాన గాంధీ చౌరస్తా మోతుల గూడెం చౌరస్తాలో ట్రాఫిక్ సమస్యలు, ఎండాకాలం వస్తున్న సందర్భంలో నీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సమస్య, గత ప్రభుత్వంలో నిర్మాణం చేసిన ఇండ్లను మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం వార్డులో ఎవరి ఇష్టానుసారం వారు అక్రమన చేసుకొని ఇండ్లకు తాళాలు వేసుకుంటున్న చూసి చూడనట్లు వివరిస్తున్న మున్సిపల్ శాఖ మరియు రెవెన్యూ శాఖ అధికారులు, అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి వారికి కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు.

మున్సిపాలిటీ పరిధిలోని మంగళవారం వారసంత టెండర్ పూర్తయి, మున్సిపాలిటీకి 40 నుండి 50 లక్షలు ఆదాయం వస్తున్నప్పటికీ వారసంతలో మాత్రం ఎలాంటి సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా కాంట్రాక్టర్లు పాలకవర్గాలతో కుమ్మక్కై వినియోగదారులను అమ్మకం దారులను, తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. స్థానికంగా ఉన్న సమస్యలపై పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో దశలవారీగా ప్రజల్ని సమీకరించి ఆందోళన పోరాటాల దిగుతామని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు వడ్లూరి కిషోర్, గడ్డం శోభన్ లు పాల్గొన్నారు.



# ఉద్యమకారుల జిల్లా ఉపాధ్యక్షులు గా ఆరగొండ సంతోష్ ఏకగ్రీవం


వీణవంక, నేటిధాత్రి:
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడిగా ఆరగొండ సంతోష్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ ఎన్నికకు రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మరియు కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎక్కటి సంజీవరెడ్డి, ఎన్నుకోవడం జరిగింది వీణవంక మండలం కిష్టంపేట గ్రామానికి చెందిన ఆరగొండ సంతోష్ ను ఎన్నుకోవడం పట్ల మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తనదైన శైలిని ప్రదర్శించినందుకుగాను గుర్తించి తనకు ఈ పదవి అందించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల శంకర్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్, స్టేట్ కార్యదర్శి నిల నాగరాజు ఉద్యమ కారుల ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలపడం జరిగింది.

# కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా చందుపట్ల జనార్దన్ రెడ్డి



జైపూర్,నేటిధాత్రి:
టిపిసిసి రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,మంత్రులు వివేక్, జూపల్లి కృష్ణారావుల సమక్షంలో శుక్రవారం జిల్లాస్థాయి కాంగ్రెస్ సర్వసభ్య సమావేశంలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు.జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ఏఐసిసి సెక్రెటరీ సచిన్ షాబాద్,ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు,ఎమ్మెల్సీ దండే విఠల్ వంటి ప్రముఖ నేతలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా కిష్టాపూర్ గ్రామానికి చెందిన చందుపట్ల జనార్దన్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియామక పత్రాన్ని అందుకుని బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భాన్ని జిల్లా కేంద్రంలో స్థానిక గ్రామస్తులతో కలిసి పంచుకొని మాట్లాడారు.తన సేవా దృక్పథాన్ని గుర్తించి ఈ బాధ్యతను అప్పగించిన పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా ఉద్ఘాటించారు.

# షకీనా చర్చిలో గుడ్ ఫ్రైడే ప్రార్థనలు



తిరుపతి నేటిధాత్రి:
గుడ్ ఫ్రైడే సందర్భంగా తిరుపతిలోని కేబి లేఅవుట్ లోని షెకీనా చర్చిలో పాస్టర్ అరుణ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారని ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం స్థానిక కేబి లేఅవుట్ లోని షెకీనా చర్చిలో ఉదయం 9 గంటల నుంచి గుడ్ ఫ్రైడే ప్రత్యేక ప్రార్థనలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పాస్టర్ అరుల్ అరుసు ప్రత్యేక సందేశంలో మానవాళి పాప విమోచన కోసం యేసుక్రీస్తు కల్వరి సిలువకు తనను తాను అర్పించుకొన్న దినమును శుభ శుక్రవారమని, ఆ సిలువలో కార్చిన తమ పవిత్ర రక్తము ద్వారా ప్రతి మానవుని పాపములు శుద్ధి చేయబడుతుందని,పాస్టర్. అరుల్ అరసు తెలిపారు. యేసుక్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటల గూర్చి ప్రత్యేక ధ్యానం గురించి ఏడుగురు వక్తలు బోధించారు. యేసు క్రీస్తు ప్రేమ, క్షమాగుణం, దయ జాలిని తలంచుకొని ప్రతివారు క్రీస్తు మార్గములో జీవించాలని పాస్టర్.జోయల్ జెబస్టియన్ బోధించారు. ఈ కార్యక్రమములో బాబు రావు, మెర్సీ, మౌనిక, జెరోం, క్రిస్టోఫర్, జెర్మియా, జెస్సికా, జెన్నిఫర్, జాషువా తదితరులు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో వీర హనుమాన్ విజయ యాత్ర.



కోదాడ, నేటిధాత్రి:
పట్టణంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ సంయుక్త ఆధ్వర్యంలో వీరహనుమాన్ విజయ యాత్ర' శోభాయమానంగా జరిగింది. శ్రీరంగాపురం ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజల అనంతరం ఈ యాత్రను మున్సిపల్ చైర్‌పర్సన్ యెర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, ఏబీవీపీ రాష్ట్ర పూర్వ కార్యదర్శి చింతకాయల ఝాన్సీ ముఖ్య అతిథులుగా హాజరై కొబ్బరికాయలు కొట్టి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరుస్తాయని పేర్కొన్నారు.హనుమంతుని ఆశీస్సులతో పట్టణ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అతిథులు ఆకాంక్షించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన ఈ యాత్రలో భక్తులు పెద్ద ఎత్తున జై శ్రీరామ్ జై హనుమాన్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లీశ్వరి, బండారు కవితా రెడ్డి, యాద నవీన్, రచ్చ సతీష్, లక్ష్మి, వెంకటేశ్వరరావు,భూమా గణేష్, కనగాల వెంకటరామయ్య, మల్లెబోయిన వెంకటేష్ బాబు, కటకోజు నాగేంద్ర చారి,బొలిశెట్టి కృష్ణయ్య, కనగాల నారాయణ, సాతులూరి హనుమంతరావు, యాద నవీన్, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# విలీన గ్రామాల సర్వేతో ముఖాభివృద్ధికి కృషి



- నూతన డివిజన్ల ఏర్పాటు తథ్యం..
- మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత..
- సుల్తాన్పూర్ లో కోటి రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణం..
- వడకపల్లిలో 9.80 కోట్ల రూపాయలతో రాక్ పార్క్..
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

నేటిధాత్రి, పాటన్ చేరు :
అమీన్పూర్ డివిజన్ పరిధిలోని వడకపల్లి, కిష్టారెడ్డిపేట, ఐలాపూర్, సుల్తాన్పూర్, దయార, పటేల్ గూడ, ఐలాపూర్ తండా, జానకంపేట గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఉదయం అమీన్పూర్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, ఇంజనీరింగ్ ఈఈ సురేష్, మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి లతో కలిసి విలీన గ్రామాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పర్యటించారు. ఈ సందర్భంగా పెండింగ్ పనులు, నూతనంగా చేపట్టబోయే అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎనిమిది గ్రామాల పరిధిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోనీ జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవన నిర్మాణ పనులు నత్త నడక కొనసాగడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాబోయే విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే లోపు పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.వడక్ పల్లి గ్రామంలో గల పురాతన కోటను అభివృద్ధిపరిచేందుకు హెచ్ఎండిఏ నిధులు మంజూరు చేసిందని తెలిపారు. 9 కోట్ల 80 లక్షల రూపాయలతో కోట చుట్టూ రాక్ పార్కు అభివృద్ధి చేసేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. పూర్తిస్థాయిలో సర్వే నిర్వహించి.. అతి త్వరలో పార్కు నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. సుల్తాన్ పూర్ గ్రామంలో మోల్డ్ టెక్ పరిశ్రమ సహకారంతో ఒక కోటి రూపాయలతో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయబోతున్నట్లు తెలిపారు. సుల్తాన్పూర్ లో నూతనంగా నిర్మించిన ఫంక్షన్ హాల్, మల్లన్న దేవాలయాన్ని అతి త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అమీన్పూర్, పటాన్చెరు సర్కిళ్ల పరిధిలో జనాభాకు అనుగుణంగా మరో ఐదు డివిజన్లు ఏర్పాటు చేయాలని ఇప్పటికే ప్రభుత్వానికి విన్నవించడం జరిగిందని తెలిపారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సి ఎస్ ఆర్ నిధులతో అభివృద్ధిని పరుగులు పెట్టించబోతున్నట్లు తెలిపారు. అనంతరం దయారా గ్రామంలో యూత్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సత్యనారాయణ, రాజు, కృష్ణ, పాండు, శ్రీకాంత్, మల్లేష్, భాస్కర్ గౌడ్, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# 26వ వార్డులో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కౌన్సిలర్




నర్సంపేట,నేటిధాత్రి:
నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 26వ వార్డులో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ మండల శ్రీదేవి శ్రీనివాస్ ప్రారంభించారు.వార్డు అభివృద్ధిలో భాగంగా నెహ్రూ పార్క్ కాంప్లెక్స్ మెయిన్ రోడ్డునుంచి పెద్ద కాలువ వరకు సుమారు రూ.20 లక్షల టఫీడ్కో నిధులతో ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.


అభివృద్ధి పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా టఫీడ్కో నిధులతో మంజూరైన అంతర్గత రోడ్ల నిర్మాణంలో భాగంగా పనులు ప్రారంభించి నిర్మాణ నాణ్యతను పరిశీలించారు. కాంట్రాక్టర్లు, ఏజెన్సీ ప్రతినిధులు ఎక్కడా నిబంధనలు అతిక్రమించకుండా, ప్రజలకు దీర్ఘకాలం ఉపయోగపడేలా అత్యంత నాణ్యతతో పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.వార్డు ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని మండల శ్రీదేవి శ్రీనివాస్ తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ టీచర్లు సదానందచారి, భాస్కరాచారి, నాయకులు వేల్పుల కన్నయ్య, గుండెబోయిన శివకోటి, అడప రాంబాబు, వేల్పుల శ్రీను, నీరటి రంజిత్, సంఘ లింగమూర్తి, సంఘ రమేష్, నాడెం రామకృష్ణ, ఏజెన్సీ సూపర్వైజర్ సతీష్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# Amitshah: The Modern -Day Chanakya

- **A leader tempered and toughened by setbacks**
- **An unrivalled genius in the art of election management**
- **Possessing strategic expertise honed alongside Modi in their home state of Gujarat**
- **A committed leader who strove relentlessly, every single moment, to bring the party to power at the Centre**
- **A most trusted and loyal confidant of Prime Minister Narendra Modi**






- **A leader who rose to an indomitable stature, even after being exiled from Gujarat due to political vendetta**
- **Shah utilized his time away from Gujarat to cultivate a deep understanding of Uttar Pradesh**
- **Consequently, the BJP achieved a resounding victory in Uttar Pradesh**
- **Played a pivotal role in the abrogation of Article 370**
- **Actively engaged in the task of cleansing the political system of the impurities accumulated during the Congress era**

HYDERABAD, NETIDHAHRI:

Amit Anilchandra Shah, who represents the Gandhinagar parliamentary constituency in Gujarat in the Lok Sabha, has been serving as the country's 32nd Home Minister since 2019. Furthermore, since July 2021, he has also served as the nation's first Minister of Cooperation. From 2014 to 2020, he served as the 10th National President of the Bharatiya Janata Party (BJP). Additionally, he has continued to serve as the Chairman of the National Democratic Alliance (NDA) since 2014. He was elected to the Rajya Sabha during the period between 2017 and 2019. He is not only the BJP's chief strategist but also a very close associate of Prime Minister Narendra Modi. He was elected to the Gujarat Legislative Assembly from the Sarkhej constituency between 1997 and 2012, and subsequently from the Naranpura seat between 2012 and 2017. From 2002 to 2012, he served as the Minister of State for Home, Law and Judiciary, Prisons, Border Security, Civil Defence, Excise, Home Guards, Transport, Prohibition Enforcement, Village Defence Force, Police Housing, and Legislative and Parliamentary Affairs in the cabinet of the then Chief Minister, Narendra Modi. During his student days, he was an active member of the ABVP. Having risen to a prominent position within the ABVP by the age of 18, he joined the BJP in 1987. In the 2014 Lok Sabha elections, he was appointed as the BJP's 'in-charge' for the state of Uttar Pradesh—a region considered the most politically crucial in the country. In these elections, the BJP achieved a resounding victory by winning 73 out of the total 80 seats, a feat that stood as a testament to Amit Shah's strategic acumen. Following this success, he was appointed as the party's National President. Although he steered the party to victory in the elections held in Maharashtra, Haryana, Jammu & Kashmir, Jharkhand, and Assam during his first two years in office, the party failed to come to power in Delhi and Bihar in the elections held in 2015. In the 2017 Assembly elections, he successfully led the party to power in the states of Uttar Pradesh, Uttarakhand, Gujarat, and Manipur. However, in the Punjab elections held that same year, the Akali Dal–BJP alliance lost power. In the 2018 Assembly elections, the party suffered defeats in the states of Chhattisgarh, Rajasthan, and Madhya Pradesh, thereby being relegated to the position of the opposition.

Amit Shah was born on October 22, 1964, in Mumbai, into a Gujarati Hindu Baniya family. His great-grandfather served as the Nagar Shreshti (chief merchant) of the town of Mansa. Currently, Mansa is a municipality located in the Gandhinagar district; however, in those days, it existed as the Mansa princely state. Mansa was a prominent town within this princely state, which was ruled by the Rajputs. Amit Shah's father was a businessman hailing from the town of Mansa; he owned a business dealing in PVC pipes. The town of Mansa was also referred to as Mehsana. It was here that Amit Shah completed his school education; subsequently, in Ahmedabad, he earned a Bachelor's degree in Biochemistry from the C.U. Shah Science College and assisted his father in his business. Later, he worked as a stockbroker and served in cooperative banks. Amit Shah's wife is named Sonal Shah. The couple has a son named Jay Shah. Amit Shah has six sisters, two of whom currently reside in Chicago. On June 8, 2010, Amit Shah's mother passed away following an illness.

From his childhood, he actively participated in the activities of the Rashtriya Swayamsevak Sangh (RSS). Even at a very young age, he regularly and actively attended Shakha (branch) programs held in his neighborhood. During his days as a degree student in Ahmedabad, in 1982, he became an RSS Swayamsevak (volunteer). At that time, the current Prime Minister, Narendra Modi, was serving as an RSS Pracharak (full-time worker) in the city, in charge of youth activities. From that point on, Narendra Modi became well-acquainted with him. Subsequently, acting on Modi's suggestion, he joined the Akhil Bharatiya Vidyarthi Parishad (ABVP)—the student wing of the RSS—in 1983. Eventually, in 1987, he formally took up membership in the Bharatiya Janata Party (BJP). Interestingly, it is noteworthy that Narendra Modi himself joined the BJP just one year after he did. Later, he joined the Bharatiya Janata Yuva Morcha (BJYM)—the youth wing of the BJP—as a grassroots worker. Rising through the organizational hierarchy of the BJYM, he progressed from the Taluka (block) level all the way to the state level, eventually attaining the ranks of General Secretary and Vice President. His exceptional skills in poll management exposed during the 1991 Lok Sabha elections, when senior BJP leader Lal Krishna Advani contested the polls.

In 1995, the BJP formed a government in Gujarat for the very first time, with Keshubhai Patel assuming the office of Chief Minister. At that juncture, the rural areas of Gujarat were considered an impregnable stronghold for the Congress party. To dismantle this dominance, Narendra Modi and Amit Shah devised a strategic plan: they encouraged influential second-tier leaders in every village to join the BJP. Through this approach, they successfully established a network comprising 8,000 highly influential rural leaders. Adopting this very strategy, he built strong leadership within the state's cooperative societies as well. In 1999, Amit Shah was elected as the Chairman of the Ahmedabad District Cooperative Bank—the largest of its kind in the country. He transformed the bank, which was operating at a loss of ₹ 36 crores at the time, into a profit-making entity earning ₹ 27 crores within a mere one-year span. By 2014, the bank's profits had soared to approximately ₹ 250 crores. In 2009, Amit Shah became the Vice-President of the Gujarat Cricket Association, while Modi served as its President. After Modi became Prime Minister in 2014, Shah assumed the presidency of the organization. Around 1990, during the time when Modi served as the General Secretary of the party's state unit, he exerted a profound influence on Amit Shah. Modi persuaded Chief Minister Keshubhai Patel to appoint Shah as the Chairman of the Gujarat State Financial Corporation. Subsequently, however, party leaders—such as Shankersinh Vaghela—complained to the central leadership that Modi was interfering excessively in government affairs; consequently, he was summoned to Delhi. During the period from 1995 to 2001, while Modi was working in Delhi, Shah served as his most trusted confidant in Gujarat. In 1997, through his lobbying efforts, Modi secured an election ticket for Shah to contest the by-election for the Sarkhej Assembly constituency in Gujarat. Shah won this election, thereby entering the Legislative Assembly for the first time. He successfully retained this seat in the subsequent elections held in 1998.

Facing the stigma of ineffective leadership, the party's central command removed Keshubhai Patel from the post of Chief Minister of Gujarat in 2001 and appointed Narendra Modi in his place. In the years that followed, the Modi-Shah duo systematically eliminated their political rivals. During the 12 years that Modi served as the Chief Minister of Gujarat, Amit Shah emerged as the most powerful leader in the state. Shah gained recognition as the youngest individual to hold multiple ministerial portfolios within the Modi administration. Notably, at one point, he managed as many as 12 portfolios simultaneously. Shah played a pivotal role in ensuring that the Modi government introduced the Gujarat Freedom of Religion Bill. Following the enactment of this bill, religious conversions within the state were effectively curbed. In July 2010, he was arrested in connection with the Sohrabuddin encounter case. By that time, he had risen to the stature of a formidable contender for the Chief Minister's post. It must be said that this arrest dealt a severe blow to his political career. Three months after his arrest—on October 29, 2010—the High Court granted him bail. The very next day, Justice Aftab Alam entertained a petition and ordered Amit Shah's externment from Gujarat. Consequently, between 2010 and 2012, Amit Shah was compelled to remain outside Gujarat. During this two-year period, he lived with his wife in a room at the Gujarat Bhavan in Delhi. Finally, in September 2012, the Supreme Court granted him bail, paving the way for his return to Gujarat. That same year, he contested and won the election from the Naranpura Assembly constituency. By then, the Sarkhej constituency had been abolished due to delimitation. In 2014, he was exonerated from the Sohrabuddin encounter case after a CBI court delivered a verdict clarifying that there was no evidence to suggest his involvement.

Following Modi's rise to the Prime Ministership, Amit Shah garnered immense fame and recognition in national politics. In particular, his expertise in "poll management" during elections earned him the moniker of the "Modern-day Chanakya." Under his tenure as the party's National President, the BJP crossed the milestone of 100 million memberships. His strategic acumen played a pivotal role in the BJP's victory in the 2019 general elections. Out of a total of 543 Lok Sabha constituencies, he personally campaigned in 312! He conducted a total of 18 roadshows, 161 public rallies, and 1,500 BJP meetings. As the Home Minister, he successfully introduced and secured the passage of several key bills in both Houses of Parliament—including the abrogation of Article 370 (which granted special status to Jammu and Kashmir), the National Register of Citizens (NRC), the Citizenship Amendment Act (CAA) of 2019, and the Criminal Procedure (Identification) Bill of 2022. In a sense, Amit Shah is indeed the "Modern-day Chanakya" who turned the seemingly impossible into reality!




# నేటిధాత్రి 9 NETI DHATHRI



తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
“నేటిధాత్రి 9” యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో “23 వసంతాల” అనుభవం
కలిగిన “నేటిధాత్రి” తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు “నేటిధాత్రి 9” యూట్యూబ్ ఛానల్‌ని
“పాఠక దేవుళ్ళ కోసం ” “ శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ ” ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

“నేటిధాత్రి” పత్రికను ఆదరించిన
విధంగానే “నేటిధాత్రి 9”
“ యూట్యూబ్ ఛానల్ ” కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444



మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

## సంప్రదించవలసిన చిరునామా..

**Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03**
**Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034**



# ఆరోగ్య ధాత్రి



## కాన్పు సజావుగా జరగాలంటే.. ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!


కడుపులో మరో జీవం పెరుగుతున్న దశలో.. కాబోయే తల్లి తనతో పాటు, పసికందు ఆరోగ్యాన్నీ దృష్టిలో ఉంచుకోవాలి. కాన్పు సజావుగా జరిగేందుకు శరీరానికి కొంతమేర కదలికలు అవసరమైనా, ఎక్కువ శ్రమతో కూడిన పనులకు మాత్రం దూరంగా ఉండాల్సిందే.

బరువులు మోయొద్దు అని పెద్దలు చెప్పే మాట శాస్త్రీయమే. బరువైన వస్తువులను మోయడం, అటూ ఇటూ జరపడం వల్ల నడుము, వెన్నె ముకకు గాయం కావచ్చు. అప్పటికే జారి ఉన్న పెల్విక్ కండరాలు ఇంకాస్త దెబ్బతినవచ్చు.

ఎక్కువసేపు నిలబడే ఉండటం వల్ల కాళ్ల వాపులతో పాటు, నడుము నొప్పి వచ్చే ప్రమాదం ఉంది. ముఖ్యంగా మార్నింగ్ సిక్‌నెస్, నిస్సత్తువ ఉన్నవారు ఈ విషయంలో మరింత జాగ్రత్తగా ఉండాలి.

బట్టలు ఉతకడం లాంటి పనులను పూర్తిగా ఒంగిపోయి చేయకూడదు. పొట్ట మీద బరువు పడటం వల్ల, ఈ భంగిమ గర్భిణికి శ్రమ కలిగిస్తుంది. సయాటిక్ నెర్వ్ మీద ఒత్తిడి పెరుగుతుంది.

ఎత్తు ఎక్కడం, అది కూడా ఏదైనా బరువైన వస్తువును పట్టుకుని ఎక్కడం ఏమంత క్షేమం కాదు. గర్భంతో ఉన్నప్పుడు శరీర సమతుల్యత భిన్నంగా ఉంటుంది. కాబట్టి త్వరగా అదుపు తప్పే ప్రమాదం ఉంది.



ఈ సమయంలో పెంపుడు జంతువుల వ్యర్థాలు శుభ్రం చేయడం కూడా మంచిది కాదు. వాటిలోని బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకు దారితీసి.. కడుపులోని బిడ్డ ఆరోగ్యాన్ని ప్రభావితం చేయవచ్చు.

## పరగడుపున వెల్లుల్లి తింటే ఇన్ని ప్రయోజనాలు ఉన్నాయా?



వెల్లుల్లి సహజమైన యాంటీబయాటిక్. ఎన్నో రకాలైన ఇన్ఫెక్షన్లను దూరం చేస్తుంది. అందులోనూ, పరగడుపునే తినడం వల్ల అనేక ఉపయోగాలు ఉన్నాయని చెబుతున్నారు ఆయుర్వేద నిపుణులు.


- కడుపులోని హానికర బ్యాక్టీరియాను నాశనం చేస్తుంది.
- నాడీ సంబంధమైన సమస్యల నుంచి ఉపశమనం అందిస్తుంది.
- రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది.
- రోగ నిరోధక శక్తిని పెంచి వివిధ రకాల వ్యాధులను ఎదుర్కొనే బలాన్ని ఇస్తుంది.
- రక్తపోటు అదుపు తప్పకుండా చేస్తుంది.
- అజీర్తిని నివారించి, జీర్ణ వ్యవస్థను మెరుగుపరుస్తుంది.
- కాలేయం, మూత్రాశయం మరింత సమర్థంగా పనిచేస్తాయి.
- ఒంట్లో పేరుకుపోయిన మలినాలను దూరం చేస్తుంది.
- రక్తప్రసారాన్ని మెరుగుపరిచి, గుండెకు బలాన్ని అందిస్తుంది.

## అధిక బరువుతో బాధపడుతున్నారా..

### అయితే ఈ డైట్ ఫాలో అవండి..

అధిక బరువు.. చాలామందిని బాధపెడుతున్న సమస్య. సీట్లోంచి కదలనివ్వని నిర్లిప్త జీవనశైలికి తోడు, పోషక విలువల్లేని జంక్ ఫుడ్ కారణంగా.. వయసుతో సంబంధం లేకుండా వేధిస్తున్నది. ఊబకాయాన్ని వదిలించుకునేందుకు ఇంటర్నెట్‌లో చాలా ఉపాయాలే కనిపిస్తాయి. వాటిలో ఒకటి 'మార్నింగ్ బనానా డైట్'. ఉదయం పూట అల్పాహారానికి బదులు అరటిపళ్లు తినడమే ఈ డైట్ ప్రత్యేకత. జపాన్‌కు చెందిన సుమికో అనే ఆరోగ్య నిపుణురాలు రూపొందించిన ఆహార విధానమిది.

ఈ డైట్ ప్రకారం, ఉదయం పూట కడుపు కాస్త నిండుగా అనిపించేంత వరకు అరటిపండ్లు తినాలి. ఈ డైట్ పుణ్యమాని సుమికో భర్త ఏకంగా 17 కిలోలు తగ్గారట. రాత్రి ఎనిమిది గంటల తర్వాత ఏమీ తినకపోవడం%ౌా% పాల పదార్థాలు, మిఠాయిలు, కెఫిన్, మద్యం దూరంగా ఉంచడం.. తదితర జాగ్రత్తలు కూడా తీసుకోవాలి. రోజూ తాజా పండ్లు, కూరగాయలు, సిరి ధాన్యాలు ఆరగించాలి. కాకపోతే, బనానా డైట్ విషయంలో ఓ నిర్ణయం తీసుకునే ముందు వైద్యులను సంప్రదించడం మంచిది.




## కొత్తగా జిమ్‌కు వెళ్తున్నారా.. ఆహారంలో ఈ మార్పులు చేసుకోవాల్సిందే!

కొత్త ఏడాది నుంచి జిమ్‌కు వెళ్లాలని తీర్మానించుకునేవారి సంఖ్య ఎక్కువే ఉంటుంది. ఇలాంటివారు ఆహారంలో ఎలాంటి మార్పులు చేసుకోవాలి? జిమ్‌కు వెళ్లడం ద్వారా శరీరానికి మంచి వ్యాయామం అందించవచ్చు. చాలామంది ఈ సమయంలో కఠినమైన డైటింగ్ పాటిస్తారు. దీనికంటే, సమతుల ఆహారం తీసుకోవడమే మేలు. ప్రాసెస్డ్ ఫుడ్స్, మైదా, నూనెలు, డీప్ ఫ్రైలు మానేయాలి. కొందరు రాత్రిపూట సలాడ్స్ లాంటివి తింటారు. ఖాళీ కడుపుతో పడుకొనేవారూ ఉంటారు.

ఇది మంచిది కాదు. ప్రతీ భోజనంలో ప్రొటీన్ ఉండేలా చూసుకోవాలి. క్యారెట్, కీరా ముక్కలు కలిపిన శనగలు, అలసందలు తీసుకోవచ్చు. సలాడ్, సూప్‌లో పనీర్ ముక్కలు, సోయా లాంటివి వేసుకోవచ్చు. తక్కువ తిన్నా సరే, ప్రొటీన్ తప్పకుండా ఉండాలి. జిమ్ చేసేప్పుడు తీవ్రంగా చెమట పడుతుంది. అందుకే నీళ్లు ఎక్కువ తాగాలి. కసరత్తు చేశాక, సహజంగానే ఆకలి అధికం అవుతుంది. ఆ సమయంలో శరీరానికి తగినంత ఆహారం ఇవ్వాలి. బ్రేక్‌ఫాస్ట్‌లో పీచు పదార్థాలు, ప్రొటీన్లు తప్పక ఉండాలి.

జిమ్ చేసిన 45 నిమిషాలలోపు ప్రొటీన్ తీసుకోవాలి. అందుకోసం ఎగ్‌వైట్స్, ప్రొటీన్ పొడి కలిపిన నీళ్లు, మొలక ల్లాంటివి సరిపోతాయి. వ్యాయామం చేసేప్పుడు మరీ అలసటగా అనిపిస్తే.. పండ్లు, బాదం, కిస్‌మిస్‌లాంటివి తిని




జిమ్‌కు వెళ్లొచ్చు. క్యారెట్ జ్యూస్ లాంటివీ తాగొచ్చు. వ్యాయామం మధ్యలో నీళ్లు తాగుతూ ఉండాలి. నిమ్మకాయ నీళ్లు, జీరా పానీ లాంటివి ప్రయత్నించొచ్చు. మల్టీగ్రెయిన్ బ్రెడ్ –పీనట్ బటర్, చికెన్ సూప్ ఈ సమయంలో శరీరానికి మేలు చేస్తాయి. వారంలో మూడుసార్లయినా ఆకుకూరలు తినాలి. ఈ సమయంలో ఆహారం పట్ల శ్రద్ధ తీసుకోవడం వల్ల చక్కటి ఫలితాలు ఉంటాయి.

## మెరుగైన ఆరోగ్యం కోసం ఏ ఆహారం తీసుకోవాలంటే..!

న్యూఢిల్లీ : ఆరోగ్యం మెరుగుపడేందుకు, జీవన శైలి వ్యాధుల ముప్పు నుంచి తప్పించుకునేందుకు సమతులాహారం తప్పనిసరిగా తీసుకోవాలని పోషకాహార నిపుణలు సూచిస్తున్నారు. నూతన ఏడాదిలో మీ ఆహారపు అలవాట్లు, జీవనశైలిని మార్చుకునేందుకు ఇదే సరైన సమయం. ఆరోగ్యకర జీవనశైలిని అలవరుచుకోవడం న్యూ ఇయర్ రిజల్యూషన్‌గా ఎంచుకోవచ్చు.

మెరుగైన ఆరోగ్యం కోసం పోషకాహార నిపుణులు పలు సూచనలు చేస్తున్నారు. రోజువారీ ఆహారంలో భాగంగా పండ్లు, కూరగాయలు, ప్రొటీన్స్, పప్పు ధాన్యాలు, ఆరోగ్యకర కొవ్వులు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అత్యవసర పోషకాలు, ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు ఆహారం ద్వారా సమకూరుతాయి. అయితే ఏది తీసుకున్నా




సమతులాహారం  మితాహారం  తగినంత నీరు తీసుకోవాలి  మొక్కల ఆధారిత ప్రొటీన్స్
తీపి పదార్థాలకు చెక్  ఆరోగ్యకర కొవ్వులు  మనసుపెట్టి తినడం  సోడియం వాడకం తగ్గించాలి

మితాహారంతో పాటు ఇంట్లో తయారుచేసిన ఆహారాన్నే తీసుకోవాలని, ప్రాసెస్డ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇక మెరుగైన ఆరోగ్యం కోసం ఈ సూచనలు పాటించాలని పేర్కొంటున్నారు.

## ఈ వింటర్ సూపర్ ఫుడ్స్‌తో మెరుగైన ఆరోగ్యం సొంతం

చలికాలంలో జలుబు, దగ్గు, జ్వరం వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు ప్రబలుతుంటాయి. అయితే ఆరోగ్యకరమైన ఆహారంతో వీటి బారిన పడకుండా ఇమ్యూనిటీని పెంచుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. వింటర్ సూపర్ ఫుడ్స్‌తో శరీరాన్ని వేడిగా ఉంచుకోవడంతో పాటు ఆరోగ్యాన్నీ పరిరక్షించుకోవచ్చు.

ఎర్ర ముల్లంగిగా పిలిచే టర్నిప్స్ ఈ కాలంలో ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వింటర గేమ్ ఛేంజర్‌గా ఎర్ర ముల్లంగిని చెబుతుంటారు. ఈ దుంపలు విటమిన్ సీ, విటమిన్ కేతో మన రోగ నిరోధక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ఐరన్ లోపాన్ని అధిగమించేందుకు చక్కగా పనిచేస్తాయి. ఇక స్వీట్ పొటాటో, బాదం వింటర్‌లో ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలో మెదడు పనితీరును మెరుగుపరిచే పోషకాలు పుష్కలంగా ఉంటాయి. ఇంకా ఒమెగా 3 పవర్‌హౌస్‌గా పేరొందిన ఫ్లాక్స్ సీడ్స్, వాల్‌నట్స్, చియా సీడ్స్ వంటి



గింజల్లో విటమిన్ ఈ, జింక్ వంటి సూక్ష్మ పోషకాలు అధికంగా ఉంటాయి. ఇక మాంసాహారులు ఈ సీజన్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లతో పాటు క్యాల్షియం, ఫాస్ఫరస్, విటమిన్లు, మినరల్స్, జింక్ లభించే ఫిష్‌ను తీసుకోవచ్చు.

